

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 206 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 4 డిసెంబర్ 2025 | వెల : 4/-



# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

**మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం యోచిస్తోంది'**

**బీఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో మీరే ఆలోచించండి**

- "బీఆర్ఎస్ లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కూలేశ్వరమైపోయింది
- కాంగ్రెస్ హయాంలో కట్టిన ఎస్సారెస్పీ ఎలా ఉంది
- కేసీఆర్ హయాంలో రేషన్ కార్డు కావాలంటే దొర గడీ ముందు చేతులు కట్టి నిల్చోవాల్సిన పరిస్థితి
- ఆనాడు దొడ్డుబియ్యం ఇస్తే, మనం ఈరోజు 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం.

సిద్దిపేట

రూ.262.78 కోట్లతో హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. 2001లో ఈ ప్రాంతం నుంచే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హుస్నాబాద్ ప్రజల అభిమానం మరవలేన న్నారు. "మీ ఓటుతో దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడి, కాంగ్రెస్ ప్రజాపాలనను తీసుకొచ్చిన రోజు డిసెంబర్ 3. మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేశాం. మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం యోచిస్తోంది" అని రేవంత్ చెప్పారు. "బీఆర్ఎస్ లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కూలేశ్వరమైపోయింది. కాంగ్రెస్ హయాంలో కట్టిన ఎస్సారెస్పీ ఎలా ఉంది. బీఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో మీరే ఆలోచించండి. దేశంలో భాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకూ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులే ఇవాళ వ్యవసాయ రంగాన్ని - మిగతా3లో




### కొత్త ఫోన్‌లలో 'సంచార్ సాథీ' తప్పనిసరేం కాదు

- కేంద్ర టెలికామ్ విభాగం ప్రకటన
- సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు
- సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారు
- తప్పనిసరి చేయడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని తెలిపింది
- యాప్ తప్పనిసరి అని ఆదేశాలు ఇవ్వడం ద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి భావించామని వెల్లడి

# ప్రధానికి ఆహ్వానం

**ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ... గ్లోబల్ సమిట్‌కు ఆహ్వానం**

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు ప్రధానికి ఆహ్వానం**

**కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయిన తెలంగాణ బృందం**

**మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీని కూడా సదస్సుకు ఆహ్వానిస్తున్న సర్కార్**



ఢిల్లీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాల్సిందిగా ప్రధానికి ఆయన ఆహ్వానం అందించారు. పార్లమెంట్ భవనంలో జరిగిన ఈ భేటీలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రేవంత్ వెంట ఉన్నారు. సుమారు అరగంటపాటు ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా.. డిసెంబర్ 8,9వ తేదీల్లో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. అలాగే.. రీజినల్ రింగ్ రోడ్డు, బెంగళూరు చెన్నై హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్, మెట్రో విస్తరణకు నిధులు ఇవ్వాలని సీఎం ప్రధానిని కోరినట్లు తెలుస్తోంది. అంతకు ముందు తెలంగాణ - మిగతా3లో



### రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

- హిందూ దేవుళ్లను అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శ
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయని వ్యాఖ్య
- హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తుంచుకోండని హితవు

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్లను అవమానించేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు గాయపరిచేలా ఉన్నాయని అన్నారు. - మిగతా3లో



### వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

- అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టిన జైశంకర్
- ఆంక్షలు విధిస్తే ఆ దేశ సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశముందని వ్యాఖ్య
- నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరుదేశాలకు ప్రయోజనమన్న జైశంకర్

### కోటి రూపాయల నంబర్ ప్లేట్ కథ కంచికి

- డబ్బు కట్టలేదని బిడ్డర్ ఆస్తులపై విచారణ
- హర్యానాలో రూ.1.17 కోట్లకు నంబర్ ప్లేట్ గెలుచుకున్న వ్యక్తి
- గడువులోగా డబ్బు చెల్లించడంలో విఫలం
- బిడ్డర్ సుధీర్ కుమార్ ఆస్తులపై విచారణకు ప్రభుత్వం ఆదేశం
- సాంకేతిక సమస్యలు, కుటుంబ సభ్యుల అభ్యంతరమే కారణమంటున్న బిడ్డర్
- నంబర్ ప్లేట్‌కు మళ్లీ వేలం నిర్వహించనున్న అధికారులు




# మునిసిపాలిటీలు విలీనం.. 'డ్రాఫ్ట్' తయారీలో లీనం

**ఆర్డినెన్స్ వచ్చాక.. మూడు రోజుల్లో నోటిఫికేషన్**

**జీహెచ్ఎంసీలో వార్డుల డీలిమిటేషన్‌కు అధికారుల పేపర్ వర్క్**

**ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణ**

**27 మునిసిపాలిటీల విలీనం నేపథ్యంలో..**




హైదరాబాద్

శివారు మునిసిపాలిటీలు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)లో విలీనమయ్యాయి.. అధికారులు డ్రాఫ్ట్ తయారీలో లీనమయ్యారు.. ఈ మేరకు వార్డుల పునర్విభజనకు రంగం సిద్ధమవుతోంది. జీహెచ్ఎంసీలో 20 మునిసిపాలిటీలు, 7 మునిసిపల్ కార్పొరేషన్ల విలీనానికి సంబంధించిన ఆర్డినెన్స్ వెలువడిన అనంతరం మూడు రోజుల్లోగా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కసరత్తు సాగుతోంది.. వార్డుల పునర్విభజనపై ప్రజల అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం అధికారులు తుది నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. విలీనమవుతున్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు ఉన్న ప్రాంతాన్ని ఇప్పటికే తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీక్యూర్)గా పిలుస్తున్నారు. అయితే దానికి చట్టబద్ధత కల్పించేందుకూ కసరత్తు చేస్తున్నారు. ఔటర్ రింగ్‌రోడ్ వరకు ఉన్న ప్రాంతాన్ని ఇకపై టీక్యూర్‌గానే వ్యవహరించనున్నారు. ఈ పరిధిలో - మిగతా3లో



### ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

- ఐదుగురు మావోయిస్టులు మృతి
- బస్తర్ డివిజన్ లోని అటవీ ప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్
- మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు చోటు

# ఇక మొత్తం నాలుగు బ్యాంకులే

**ముంబై :** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసింది. అప్పట్లో కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టించింది.. ఇప్పుడిక మళ్లి విడత విలీన ప్రక్రియకు కేంద్రం సిద్ధమవుతున్న తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక అసలైన అంతరార్థం ఏంటనేది సామాన్యలకు అంతు పట్టకుండా ఉంది. ప్రస్తుతం మన దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు 12 వరకు ఉన్నాయి. వీటి సంఖ్యను నాలుగు వరకు తగ్గించాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా నాలుగు పెద్ద బ్యాంకులుగా మారుస్తామని చెబుతోంది.. ఇకపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా ? యూనియన్ బ్యాంకులు మాత్రమే ఉంటాయని తెలుస్తోంది. మిగతా బ్యాంకులను వీటిలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంకు విలీనం. గతంలో యూనియన్ బ్యాంకులో ఆంధ్ర బ్యాంకు విలీనమైంది. ఇప్పుడు కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంక్ విలీనం అయ్యే అవకాశం కనిపిస్తోంది. వీటికింద ఇండియన్ బ్యాంకు, యూకో బ్యాంక్ లను తీసుకొస్తారని ప్రచారం జరుగుతుంది. తద్వారా ఏర్పాటయ్యే పెద్ద బ్యాంకు తోపాటు, వచ్చే రోజుల్లో కేవలం ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లను మాత్రమే కొనసాగించే ఆలోచనలో కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఇతర మధ్య తరహా ప్రభుత్వ రంగ బ్యాంకులైన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లో విలీనం చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పంజాబ్ అండ్ సింధు బ్యాంకుపై ఇప్పటివరకు కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇప్పటికైతే విలీనం గురించి చర్చలు మాత్రమే జరుగుతున్నాయి. ఆర్థిక మంత్రి ఆమోదం కోసం ఫైల్ పంపించిన తర్వాత.. అక్కడి నుంచి అనుమతి అనేది లభించిన తర్వాత.. క్యాబినెట్ సెక్రటేరియట్ లో ఉన్నతాధికారుల అభిప్రాయాలను తీసుకుంటారు. ఆ తర్వాత ప్రధాన కార్యాలయం వరకు పంపిస్తారు. మార్కెట్లను నియంత్రించే సెబీ పరిశీలనకు కూడా ఈ ఫైల్ వెళ్తుంది. ఇవన్నీ ఓకే అయితే వచ్చే ఏడాది విలీన ప్రక్రియ పూర్తవుతుంది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత విలీన ప్రక్రియలో 27 నుంచి 12 వరకు బ్యాంకుల సంఖ్యను తగ్గించారు. బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేయడం.. కార్యాలయాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం.. అంతర్జాతీయంగా పోటీని పెంచడం వంటి వాటి ద్వారా బ్యాంకుల విలీన ప్రతిపాదనను ఆర్థిక శాఖ రూపొందించినట్లు తెలుస్తోంది.. పెద్ద బ్యాంకులుగా ఏర్పాటు చేయడం వల్ల ఖాతాదారుల్లో కూడా విశ్వసనీయత పెరుగుతుందని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు.




# మారని పాకిస్తాన్ వక్రబుద్ధి
## వరద బాధితులకు ఎక్స్పైర్ ఫుడ్


**లాహోర్ :** పాకిస్థాన్ చిల్లర పనులకు అంతేలేకుండా పోతుంది. భారతదేశంపై నిత్యం అసత్యాలతో కూడిన వ్యాఖ్యలు చేసే పాకిస్థాన్.. తమ దేశంలో పరిస్థితులు దిగజారుతున్నా సరిచేసుకొనే ప్రయత్నం చేయడం చేయడం లేదు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నా.. ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ భారతదేశంపై దాడులకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయితే, తాజాగా.. పాకిస్థాన్ తనకు అలవాటుగా మారిన చిల్లర పనులతో ప్రపంచ దేశాల ముందు పరువు పోగొట్టుకుంది.దిత్వా తుపాను ఇటీవల శ్రీలంకలో విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ తుపాను కారణంగా ఆ దేశం అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా 350మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. దాదాపు 11.18లక్షల మందిపై విపత్తు ప్రభావం పడిందని శ్రీలంక పేర్కొంది. దిత్వాతో భారీ నష్టపోయిన శ్రీలంకను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకొస్తున్నాయి. భారతదేశం కూడా శ్రీలంకకు అండగా నిలిచింది.శ్రీలంకలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ఆపదలో ఉన్నవారిని రక్షిస్తున్నాయి. ఆపరేషన్ సాగర్ బంధు పేరిట శ్రీలంకలో భారత్ సహాయక చర్యలు నిర్వహిస్తోంది. అంతేకాక.. తమ వంతుగా ఆహారం, వైద్య సామగ్రి, అత్యవసర సదుపాయాలను శ్రీలంకకు అందిస్తోంది.దిత్వా తుపాను ప్రభావంతో వణుకుతున్న శ్రీలంక కు భారత్ తో పాటు పాకిస్థాన్ సాయం అందించింది. అయితే, పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సింది పోయి.. వారికి గడువు ముగిసిన వస్తువులను సాయంగా పంపించిందనే వార్తలు వస్తున్నాయి. వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శ్రీలంక అధికారులు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

పాకిస్థాన్ హైకమిషన్ సోషల్ మీడియాలో స్వయంగా పంచుకున్న కొలంబోకు వెళ్లే సహాయ ప్యాకేజీలపై గడువు తేదీ ఇప్పటికే ముగిసినట్లుగా ఉంది. దీంతో పాకిస్థాన్ తీరుపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీలంకకు సాయంగా ఆహారం, ఔషధాలను పాకిస్థాన్ పంపించింది. ఇవి కొలంబోకు చేరుకున్న విషయాన్ని తెలయజేస్తూ శ్రీలంకకు పాకిస్థాన్ ఇప్పుడు ఎప్పుడూ అండగా ఉంటుంది అని ముద్రించిన ప్యాకెట్లను శ్రీలంకలోని పాకిస్థాన్ హై కమిషన్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

ఆ ప్యాకెట్లపై గడువు తేదీ 2024 అక్టోబర్ లోనే ముగిసినట్లు తెలిసింది. వీటిని గమనించిన శ్రీలంక అధికారులు.. ఈ విషయాన్ని పాకిస్థాన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పాకిస్థాన్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పాకిస్థాన్ పొరుగుదేశాలకు అందించే సహాయంలోనూ చిల్లర పనులకు పాల్పడటంతో ప్రపంచ దేశాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ.. బీజేపీ ఎంపీలకు ప్రధాని కీలక సూచనలు



వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాంతో ఎస్ఐఆర్ నిర్వహణపై బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హతలేని వారిని తొలగించడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఎంపీలను ప్రధాని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని మోదీ సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు ప్రచురితమయ్యాయి. అదేవిధంగా 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండానే విపక్షాల ట్రాప్‌లో పడవద్దని ఎంపీలను హెచ్చరించారు. అదేవిధంగా ఆ రాష్ట్రంలో బీజేపీ ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని, 2021లో ఆ సంఖ్య 65కు చేరిందని చెప్పారు. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలను కోరారు. కాగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## 2028లో భారతీయ అంతరిక్ష స్టేషన్




2028 సంవత్సరం నాటికి స్పేస్ లో "భారతీయ అంతరిక్ష స్టేషన్" ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్రం ప్రభుత్వం తెలిపింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతోనే దీని నిర్మాణం చేపడుతున్నామని పార్లమెంటులో బుధవారం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి జితేందర్ సింగ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి తొలి మాడ్యూల్ ప్రక్రియ సజావుగా సాగుతుందని పేర్కొన్నారు. భారతీయ అంతరిక్ష స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని కేంద్రమంత్రి జితేందర్ సింగ్ తెలిపారు. దీనికి సంబంధించిన కీలమైన డిజైన్ మైల్ స్టోన్ ను ఇస్రో పూర్తిచేసిందన్నారు. దీని నిర్మాణం పూర్తయితే భారత వ్యోమగాములు అంతరిక్ష ప్రయాణం, సాంకేతిక ప్రయోగాలు, పరిశోధనలు చాలా సులభతరమైతాయని వారు పేర్కొన్నారు. 2024 సెప్టెంబర్ 1న భారతీయ అంతరిక్ష స్టేషన్ మ్నెదటి మాడ్యుల్ నిర్మాణానికి పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీనికి రూ.20,193 కోట్ల నిధులు కేటాయించగా 2028 వరకూ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. 2035 నాటికి ఇది పూర్తిస్థాయిలో సేవలు అందించే అవకాశం ఉంది. భారతీయ అంతరిక్ష స్టేషన్ ఏర్పాటు పూర్తయితే అమెరికా, రష్యా, చైనా దేశాల తర్వాత స్పేస్ లో స్వంత అంతరిక్ష స్టేషన్ కలిగిన నాలుగవ దేశంగా భారత్ రికార్డు సృష్టిస్తుంది.

## కొత్త ఫోన్‌లలో 'సంచార్ సాథీ' తప్పనిసరేం కాదు

కొత్తగా తయారయ్యే మొబైల్ ఫోన్లలో 'సంచార్ సాథీ యాప్‌ను ముందుగానే ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరేం కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. యాప్‌ను తప్పనిసరి చేస్తూ గతంలో జారీచేసిన ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్లు బుధవారం భారత టెలికామ్ విభాగం ప్రకటించింది. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీచేసింది. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే చర్య అని విపక్షాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఎవరితో సంప్రదించకుండా నియంతృత్వంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ప్రభుత్వ ఆదేశాల తర్వాత స్వచ్ఛందంగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య పదింతలు పెరిగిందని, తమ లక్ష్యం కూడా ఇదేనని కేంద్రం తాజా ప్రకటనలో పేర్కొన్నది. సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారని, తప్పనిసరి చేయడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని తెలిపింది. యాప్ తప్పనిసరి అని ఆదేశాలు ఇవ్వడం ద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి భావించామని వెల్లడించారు. గడిచిన ఒక్కరోజులో ఆరు లక్షల మంది యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నారని, ఇది దాదాపు పదింతల పెరుగుదల అని కేంద్రం తెలిపింది. సంచార్ సాథీకి ఆదరణ పెరిగిన నేపథ్యంలో ముందస్తు ఇన్‌స్టలేషన్‌ను తప్పనిసరి చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించిందని టెలికామ్ విభాగం తన ప్రకటనలో పేర్కొన్నది.

## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి



పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు. చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు. గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..



ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది బుధవారం ఉదయం బస్తర్ డివిజన్ లోని అటవీ ప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. అక్కడ మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలి వద్ద భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది.

## కోటి రూపాయల నంబర్ ప్లేట్ కథ కంచికి




హర్యానాలో ఓ ఫ్యాన్సీ నంబర్ ప్లేట్‌ను రికార్డు స్థాయిలో రూ.1.17 కోట్లకు వేలంలో గెలుచుకుని, ఆ తర్వాత డబ్బు చెల్లించడంలో విఫలమైన వ్యక్తిపై అక్కడి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. బిడ్డర్ ఆస్తులు, ఆదాయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని రవాణా శాఖను ఆదేశించినట్లు మంత్రి అనిల్ విజ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే... నవంబర్ 26న '%ఎ=88దీ%8888' అనే నంబర్ ప్లేట్‌కు ఆన్‌లైన్‌లో వేలం జరిగింది. రూ.50,000 కనీస ధరతో ప్రారంభమైన ఈ వేలంలో రోములస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అయిన సుధీర్ కుమార్ అత్యధికంగా రూ.1.17 కోట్లకు బిడ్ దాఖలు చేసి దక్కించుకున్నారు. అయితే, ఈ నెల 1వ తేదీతో డబ్బు చెల్లించేందుకు గడువు ముగిసినా ఆయన స్పందించలేదు. కేవలం రూ.11,000 సెక్యూరిటీ డిపాజిట్‌ను వదులుకున్నారు. ఈ వ్యవహారంపై హర్యానా రవాణా శాఖ మంత్రి అనిల్ విజ్ తీవ్రంగా స్పందించారు. "వేలంలో పాల్గొనడం ఓ హాబీ కాదు, అదొక బాధ్యత. ఆర్థిక స్థోమత లేకుండా వేలంలో ధరలను పెంచే వారిని నిరోధించడానికే ఈ చర్యలు తీసుకుంటున్నాం. సుధీర్ కుమార్ ఆస్తులపై విచారణ జరిపి, అవసరమైతే ఆదాయపు పన్ను శాఖకు కూడా లేఖ రాస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు సుధీర్ కుమార్ స్పందిస్తూ.. సాంకేతిక సమస్యల వల్ల డబ్బు జమ చేయలేకపోయానని తెలిపారు. ఒక నంబర్ ప్లేట్ కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడానికి తన కుటుంబ సభ్యులు అంగీకరించడం లేదని, వారితో చర్చిస్తున్నట్లు చెప్పారు. అధికారులు మాత్రం ఈ నంబర్ ప్లేట్‌ను మళ్లీ వేలానికి ఉంచనున్నట్లు ప్రకటించారు.

సూర్య



# నేటి పాఠశాల విద్యార్థులే రేపటి వ్యవసాయ శాస్త్రవేత్తలు








**జయశంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్,డిసెంబర్03 (సూర్యరేఖ)**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో స్వతంత్ర భారత తొలి రాష్ట్రపతి మరియు వ్యవసాయశాఖ మంత్రి భారతరత్న డా.రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకొని వ్యవసాయ విద్యాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జయశంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి డా. అల్దాస్ జానయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. వ్యవసాయంలోని వివిధ కోణాలను విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా వ్యవసాయం యొక్క ఔచిత్యాన్ని తెలియచేయటం ద్వారా విద్యార్థులను వ్యవసాయ రంగం వైపు ఆకర్షించడం మరియు పాఠశాల విద్య తర్వాత వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో వృత్తిని ఎంచుకోవడం తద్వారా భారతదేశ అభివృద్ధిలో వ్యవసాయరంగం ప్రాముఖ్యతను ఇనుమడింపచేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. పాఠశాల పాఠ్యాంశాలలో ప్రస్తుతం ఉన్న జీవశాస్త్రం తో పాటు వ్యవసాయం ఆహార శాస్త్రాలకు సంబంధించిన ఒక సబ్జెక్టుగా ఉండాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. అనంతరం కార్యక్రమంలో ఏర్పాటుచేసిన వివిధ విభాగాలకు సంబంధించిన స్టాళ్లను పరిశీలించడం జరిగింది.దానిలో భాగంగా సేద్య విభాగంలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్, వ్యవసాయ పనిముట్లు,బిందు సేద్యం,కీటక శాస్త్ర విభాగంలో ఏర్పాటు చేసిన పట్టుపురుగుల పెంపకం, తేనెటీగల పెంపకం,వివిధ పంటలు ఆశించే చీడపీడలు సకశేరుక చీడపీడలు వాటి యాజమాన్యం,సమగ్ర సస్యరక్షణ పద్ధతుల పైన, బ్లాక్ సోల్జర్ ఫ్లై పైన,వ్యవసాయ విస్తరణ విభాగంలో వ్యవసాయ టూరిజం,వ్యవసాయ వర్సిటీ విస్తరణ విభాగాలపైన,వ్యవసాయ ఆర్థిక శాస్త్రంలో వ్యవసాయ మార్కెటింగ్ ఇంటలిజెన్స్ అంచనా ధరలు మరియు సాగు ఖర్చుల పైన,జన్యుశాస్త్ర విభాగంలో వివిధ పంటలలో విడుదలైన నాణ్యమైన విత్తనాలు, టిష్యూ కల్చర్,స్పీడ్ బ్రీడింగ్ ఛాంబర్,డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ మరియు మైక్రోప్రోపగేషన్ పైన,ప్లాంట్ పాథాలజీ విభాగంలో సమగ్ర తెగుళ్ల యజమాన్యం, జీవనియంత్రకాలు,వివిధ పంటలను ఆశించిన తెగుళ్ల నమూనాలు మృత్తికాశాస్త్ర విభాగంలో వివిధ పంటల్లో పోషకల లోపాలు వ్యవసాయంలో జీవన ఎరువుల ప్రాముఖ్యత సేంద్రియ ఎరువులు, మైక్రోబయాలజీ విభాగంలో జీవన ఇంధనాలపైన, విత్తన సాంకేతికత విభాగంలో విత్తనాలను నిలువ చేసే సంచులు, విత్తన నాణ్యతను మెరుగుపరిచే పద్ధతులు,ఇతర మొలక పరీక్ష పద్ధతులు, విత్తన ప్రాసెసింగ్ పైన,వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగంలో పంటలలో వాడదగిన యంత్ర పరికరాలు దీనబంధు బయోగ్యాస్ ప్లాంట్,కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ వారి చిరుధాన్యాల ప్రాసెసింగ్ మరియు ఇంక్యుబేషన్ సెంటర్ పైన,ఉద్యాన విభాగంలో పెరటి తోటల పెంపకం హైడ్రోపోనిక్స్,మిద్దె తోటల పెంపకం,వ్యవసాయ అనుభవ అభ్యాస కార్యక్రమంలో పుట్టగొడుగుల పెంపకం జీవన ఎరువుల ఉత్పత్తి కేంద్రం మరియు భూసార పరీక్ష కేంద్రం పైన ఏర్పాటుచేసిన నమూనాలను పరిశీలించి అభినందించారు.కార్యక్రమంలో వ్యవసాయ వర్సిటీ రిజిస్ట్రార్ డా.విద్యాసాగర్,డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా. ఝాన్సీరాణి,పిజి డీన్ డా.ఈశ్వరి,వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.గోవర్ధన్,వివిధ విభాగాల అధిపతులు,ప్రభుత్వ పాఠశాల, శివరాంపల్లి రాజేంద్రనగర్,ఆదర్శ విద్యాలయ హైస్కూల్,భానోదయ హైస్కూల్ ఏషియా గ్రామర్ స్కూల్,రవిబ్రిలియంట్ స్కూల్ శ్రీగాయత్రి హైస్కూల్, సిల్వర్ డేల్ దిస్కూల్, విశ్వశాంతి గ్రామర్ స్కూల్, భవాని మోడల్ హైస్కూల్,జాస్మిన్ హైస్కూల్,లిటిల్ ఏంజెల్ హైస్కూల్, శ్రీ గౌతమ్ హైస్కూల్,వెస్ట్ సైడ్ గ్రామర్ స్కూల్,టిని స్కాలర్ హైస్కూల్,కృషి హైస్కూల్,భారతీయ విద్యాభవన్,హ్యాపీ స్కాలర్స్, విద్యా భారతి,ఆరిజిన్ స్కూల్,స్ప్రింగ్ డేల్స్, ఆరాధన దిస్కూల్,ఎండి మెమోరియల్ హైస్కూల్, న్యూ బ్రిలియంట్ హైస్కూల్ నుండి విచ్చేసిన విద్యార్థులు వ్యవసాయ వర్సిటీ బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా


**ఏళ్ల తరబడి ఎదురు చూసినా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టులు..**

**ప్రభుత్వం దిగి వచ్చి సమస్యలను పరిష్కరించాలి..**

**జర్నలిస్టులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,సలీమ్,సత్యనారాయణ,అప్పరెడ్డిగూడెం భీమయ్య డిమాండ్**









**రంగారెడ్డి జిల్లా బ్యూరో,డిసెంబర్03 (సూర్యరేఖ)** ప్రభుత్వాలు మారినా..పాలకులు మారినా. జర్నలిస్టుల సమస్యలు మాత్రం తీరడం లేదని పరిష్కారంలో పాలకుల ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తుందని జర్నలిస్టులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి సలీమ్,సత్యనారాయణ,అప్పరెడ్డిగూడెం భీమయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జర్నలిస్టులుగా చేస్తూ ఏళ్ల తరబడి కనీసం ఉండటానికి ఇళ్లు కూడా లేని దీనావస్థలో జర్నలిస్టులు కొట్టుమిట్టాడుతున్నారని వివరించారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మహాధర్నా విజయవంతం కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులు ఈ ధర్నాకు హాజరయ్యారు.రంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా,జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణ,అప్ప రెడ్డిగూడెం భీమయ్య తదితరుల ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ శేరిలింగంపల్లి చేవెళ్ల,షాద్ నగర్, ఎల్బీనగర్ మహేశ్వరం ఇబ్రహీంపట్నం,కల్వకుర్తి నియోజక వర్గాల నుండి పెద్ద ఎత్తున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కొత్త ప్రభుత్వం అని ఇన్నాళ్లు వేచి చూసామని సమస్యలు పరిష్కరించకపోతే పోరుబాటనే ఎంచుకుంటామన్నారు. నూతనంగా జర్నలిస్టులకు అక్రీడేషన్లు,హెల్త్ కార్డులు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వృత్తి కమిటీలు నియమించాలని చిన్న, మధ్యతరగతి పత్రికలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**-హోరెత్తిన జర్నలిస్టుల మహాధర్నా...**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన మహాధర్నాలో జర్నలిస్టులు నినాదాలతో హైదరాబాద్ మహా నగరం దద్దరిల్లింది.సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో హైదరాబాద్ పిలుపుకు మంచి స్పందన వచ్చింది.రంగారెడ్డి జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చారు.జిల్లాతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ కార్ల ర్యాలీతో మాసబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున జర్నలిస్టులకు వారు ధన్యవాదములు తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా సానుకుల నిర్ణయం తీసుకుంటుందన్న ఆశభావం వ్యక్తం చేశారు.

## మునిసిపాలిటీలు విలీనం.. 'డ్రాఫ్ట్' తయారీలో లీనం

-మొదటిపేజీ తరువాయి

జనాభా దాదాపు 1.30 కోట్ల మంది ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. విలీనమైన మునిసిపాలిటీలు సహా జీహెచ్ఎంసీలోని అన్ని వార్డుల్ని డీలిమిటేషన్ చేసే పేపర్ వర్క్ దాదాపుగా పూర్తయింది. విలీనం, వార్డుల పునర్విభజనకు సంబంధించి చట్టపరంగా ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. విలీనమయ్యాక సైతం పరిపాలన వ్యవస్థ వార్డులు, సర్కిళ్లు, జోన్లుగానే ఉంటుంది.

**ప్రస్తుతానికి జీహెచ్ఎంసీ వరకే బడ్జెట్**

ప్రతియేటా రాబోయే ఆర్థిక సంవత్సరానికి దాదాపు నాలుగైదు నెలల ముందుగానే జీహెచ్ఎంసీ (%+ఎవీజ%) బడ్జెట్‌ను రూపొందించడం ఆనవాయితీ. ప్రస్తుతం కొత్తగా 27 స్థానిక సంస్థలు జీహెచ్ఎంసీలో విలీనమవుతున్నందున వాటిల్లోనూ పనులు చేయాల్సింది జీహెచ్ఎంసీయే. కొత్త బడ్జెట్‌ను పాలకమండలి ఆమోదించిన తర్వాత ప్రభుత్వానికి నివేదిస్తారు. జీహెచ్ఎంసీ పాలకమండలిని ఎన్నుకున్నది జీహెచ్ఎంసీ పరిధిలోని 150 వార్డుల వరకే. ఇప్పుడు కొత్తగా కలిసే స్థానిక సంస్థలకు నిధులు కేటాయించే అధికారం పాలకమండలికి సాంకేతికంగా లేదు. ఈనేపథ్యంలో ఇప్పటికైతే ప్రస్తుతం జీహెచ్ఎంసీ వరకే కొత్త బడ్జెట్‌కు అధికారులు రూపకల్పన చేశారు.

విలీనమైనవాటికి మరో రకంగా.. కొత్తగా విలీనమయ్యే వాటికి సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతి పొందడమో, మరో రకంగానో చట్టబద్ధమైన ఇబ్బందుల్లేకుండా కేటాయింపులు చేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. ప్రస్తుత పాలకమండలి గడువు వచ్చే ఫిబ్రవరి 10వ తేదీతో ముగిసిపోతుంది. ఆ తర్వాత తగిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

కొత్త బడ్జెట్‌కు సంబంధించిన కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ప్రారంభం కావడం తెలిసిందే. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురు కానందున, ఇప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారో వేచి చూడాల్సిందే. ప్రస్తుతం 27 స్థానిక సంస్థలు కలిసినా జీహెచ్ఎంసీ ఒకటిగానే ఉంటుంది. జీహెచ్ఎంసీని విభజించాలనుకుంటే కొంతకాలం తర్వాతే ఆ పని జరగనుందని సంబంధిత అధికారులు తెలిపారు.

## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

-మొదటిపేజీ తరువాయి

గతంలో కేసీఆర్ హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణలో రైతులకు ఒక న్యాయం, పారిశ్రామికవేత్తలకు మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కాదని పారిశ్రామికవేత్తలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. హిల్ట్ పాలసీని హడావుడిగా తీసుకు వచ్చారని మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు హిల్ట్ పేరుతో నగరంలో 9 వేల ఎకరాల్లో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే జరగబోయే పరిణామాలను ముఖ్యమంత్రి అంచనా వేశారా అని నిలదీశారు. హైదరాబాద్ నగరాన్ని మరో బెంగళూరుగా మార్చాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య కారణంగా పెట్టుబడులు వెనక్కి వెళ్లాయని గుర్తు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌ను కూడా అదే స్థితికి తీసుకురావాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో తాను ఏకైక మేధావినని గతంలో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, ఇప్పుడు మరొక మేధావి రేవంత్ రెడ్డి వచ్చారని విమర్శించారు.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాయి. ఇవాళ తెలంగాణా వరి దిగుబడుల్లో నంబర్ వన్ స్టేట్‌గా నిల్చింది. కేసీఆర్ హయాంలో రేషన్ కార్డు కావాలంటే దొర గడీ ముందు చేతులు కట్టి నిల్చోవాల్సిన పరిస్థితి. ఆనాడు దొడ్డుబియ్యం ఇస్తే, మనం ఈరోజు 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. ..మీ పక్కన్నే గజ్వేల్, మరోవైపు సిద్ధిపేట, ఇంకోవైపు సిరిసిల్ల ఉన్నాయి. వాటిని దేవుళ్లేమైనా పాలిస్తున్నారా..?. ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయిగానీ, ఇక్కడి గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదో మీరు ఆలోచించాలి. ఇక్కడ ఓ ఆదర్శ గ్రామం అని చెప్పి చిన్నముల్కనూరును నాడు కేసీఆర్ ఏం చేశాడో మీకు తెలుసు. మేం వాళ్లలా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయం, అభివృద్ధి చేసి చూపిస్తాం. అందుకే మంత్రి పొన్నం నా ముందు పెట్టిన అన్ని విజ్ఞప్తులకూ నిధులందిస్తామని హామీ. ఆ సర్కార్ లో ఎవ్వరికీ పదేళ్లల్లో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు రాలేదు. కానీ, మేం ఇందిరమ్మ ఇళ్లు కట్టి చూపిస్తాం. ఇవాళ మంచి ప్రభుత్వముంటే అభివృద్ధి, సంక్షేమం ఎలా ముందుకెళ్తాయో, గ్రామాల్లో కూడా మంచి సర్పంచ్‌ను ఎన్నుకుంటేనే మీ గ్రామాల అభివృద్ధి జరుగుతుంది. కాబట్టి మంచివాళ్లను సర్పంచులుగా ఎన్నుకోండి. వీలైనంతగా ఏకగ్రీవం చేసుకునే యత్నం చేయాలని పిలుపునిచ్చిన సీఎం రేవంత్.. సర్పంచులు కిరికిరిగాళ్లు వస్తే గ్రామాలు తిరోగమనం పడతాయంటూ వ్యాఖ్యానించారు.

## ప్రధానికి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

ఎంపీలతో కలిసి సీఎం రేవంత్ బృందం.. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్వినీ వైష్ణవ్‌లను కలిసింది. సదస్సుకు రావాల్సిందిగా కేంద్ర మంత్రులకు ఆహ్వానం అందించింది. ప్రధానితో భేటీ అనంతరం కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, ఎంపీల బృందం కలిసింది. రాష్ట్ర రాజకీయాలతో పాటు సదస్సు గురించి వీళ్ల మధ్య చర్చ జరిగినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## మాటలు వక్రీకరించొద్దు.. టీ నేతలకు జనసేన స్వీట్ వార్నింగ్

**హైదరాబాద్ :** పల్లె పండుగ 2.0' లో భాగంగా కోనసీమ లోని రాజోలు నియోజకవర్గం లో రీసెంట్ గానే పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కోన సీమ కొబ్బరి చెట్లను చూసి తెలంగాణ జనాలు దిష్టి పెడుతున్నారు, అందుకే అవి ఎండిపోతున్నాయి అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు రేపాయి. ఎక్కడ చూసినా దీని గురించే చర్చ. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలను అవమానించాడని , తక్షణమే ఆయన క్షమాపణలు చెప్పాలని ముందుగా ఃఖీూ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఇక నేడు తెలంగాణ మంత్రులు ఒక్కొక్కరుగా మీడియా ముందుకొచ్చి పవన్ కళ్యాణ్ పై తీవ్రమైన విమర్శలు చేస్తూ, నీ సినిమాలను తెలంగాణ లో ఆడనివ్వం, మర్యాదగా క్షమాపణలు చెప్పు అంటూ డిమాండ్ చేశారు. సాక్ష్యాత్తు సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి కూడా పవన్ కళ్యాణ్ కి ఇలాంటి వార్నింగ్ ఇచ్చాడు. అయితే పవన్ కళ్యాణ్ దీనిపై స్పందిస్తాడా లేదా? , క్షమాపణలు చెప్తాడా లేదా అని అనుకుంటున్న సమయం లో కాసేపటి క్రితమే సోషల్ మీడియా ద్వారా జనసేన పార్టీ నుండి ఒక ప్రకటన విడుదలైంది. అందులో 'రాజోలు నియోజగవర్గం లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా రైతులతో ముచ్చటిస్తూ మాట్లాడిన మాటలను తెలంగాణ మంత్రులు వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మంచి సఖ్యత ఉన్న ఈ సమయం లో వాస్తవ మాటలను వక్రీకరించి విబేధాలు సృష్టించకండి' అంటూ ఆ లేఖ లో చెప్పుకొచ్చాడు. పవన్ కళ్యాణ్ అభిమానులు కూడా అసలు తమ అభిమాన నాయకుడు ఏమి మాట్లాడాడో వీడియో ద్వారా తెలిపే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ లోని కొంతమంది నాయకులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను, తెలంగాణ ప్రజల గురించి మాట్లాడినట్టుగా వక్రీకరించి చూపించారని, ఇలాంటి నీచమైన రాజకీయాలు ఇకనైనా మానుకోండి అని, తెలంగాణ ప్రభుత్వం పై వ్యతిరేకత వచ్చినప్పుడల్లా జనాల దృష్టిని మరలించేందుకు ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేయడం కాంగ్రెస్ పార్టీ కి వెన్నతో పెట్టిన విద్య అంటూ మండిపడుతున్నారు పవన్ ఫ్యాన్స్. మాటలను వక్రీకరించవద్దు

# క్రీడాభివృద్ధికి కృషి చేస్తా




**నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్03(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తానని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.స్థానికంగా క్రీడాకారులు ఎక్కడ ఉన్నా వారిని ప్రోత్సహిస్తానని వివరించారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ సారథి యూత్ క్లబ్ సభ్యులకు స్పోర్ట్స్ మెటీరియల్ క్రికెట్ కిట్ ను అందజేశారు.అదే విధంగా డివిజన్ లోని పలు బస్తీలోని యూత్ క్లబ్ యువకులకు క్రికెట్ కిట్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జీవన విధానంలో ఆటలు కూడా భాగంగా ఉండాలని యూత్ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు యూత్ క్లబ్ యువకుల కోరిక మేరకు అందజేయడం జరిగిందని వివరించారు.పార్టీలకు అతీతంగా యువకులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని,అదేవిధంగా వీలైనంత త్వరలో యూత్ క్లబ్ కి సంబంధించి ప్లేగ్రౌండ్ ప్రహరీ గోడ స్ట్రీట్ లైట్స్ మౌలిక సదుపాయాలు పనులు తొందరలో ప్రారంభమవుతాయని కమిటీ సభ్యులకు తెలిపారు.కమిటీ తమను గుర్తించి అన్ని విధాలుగా సహకరిస్తున్న కార్పొరేటర్ కు సారథి యూత్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,తలారి చిన్న,బబ్లు,సారధి యూత్ క్లబ్ అధ్యక్షులు సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సురికంటి మహేందర్ రెడ్డి,ఎన్ను శంకర్ రెడ్డి, సంరెడ్డి శశికాంత్ రెడ్డి,సంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, నవారు చెన్న రెడ్డి,కొప్పుల నవీన్ గౌడ్,కొప్పుల కిషోర్ గౌడ్,కొప్పుల లక్ష్మన్ గౌడ్,కొప్పుల రోషన్ గౌడ్,కొప్పుల సాకేత్ గౌడ్,అక్కెం సంపత్ యాదవ్ గడ్డం సందీప్ యాదవ్,బుర్రోలు సాయ్ కుమార్ పీ.సతీష్ రెడ్డి,తాటిపాముల శివ గౌడ్,ఎన్ను కార్తిక్ రెడ్డి,ఎండపల్లి సంతోష్ రెడ్డి,పసుల రవీందర్,పలు యూత్ క్లబ్ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## కాటేదాన్ పారిశ్రామికవాడలో సమస్యలను తెలుసుకునేందుకు మాజీ మంత్రి పర్యటన..



**రాజేంద్రనగర్,డిసెంబర్03 (సూర్యరేఖ)** కాటేదాన్ పారిశ్రామికవాడలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డిలు కాటేదాన్ పారిశ్రామికవాడలో పర్యటించనున్నట్లు మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాటేదాన్ పారిశ్రామికవాడలో మాజీ మంత్రి సబితారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,లు రానున్నారని వివరించారు.ఈ మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కాటేదాన్ లోని స్వప్న థియేటర్ (ఏషియన్ మూవీస్)ఎదురుగా ఉన్న హనుమాన్ టెంపుల్ దగ్గరకు ప్రతీ బస్తీ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు గెలుచుకోవాలి.

## అక్కన్నపేట 9వ వార్డు అభ్యర్థిగా బోడ శ్రీకాంత్ (బబ్లు)

**వార్డు అభివృద్ధి పతంలో ముందుకు..9వ వార్డు ప్రజల నమ్మకమే తన బలం**



**రామాయంపేట, డిసెంబర్ 03 (సూర్య రేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో 9వ వార్డు అభ్యర్థిగా బోడ శ్రీకాంత్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ. గ్రామంలోని తొమ్మిదవ వార్డులో ప్రతి రంగంలోనూ అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,మంచినీటి సరఫరా,వీధి స్ట్రీట్‌లైట్లు వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు.అదేవిధంగా గ్రామంలోని వార్డులో నిరుపేద కుటుంబాలు వితంతువులు,వృద్ధుల కోసం పెన్షన్‌లను ఎలాంటి ఇబ్బంది లేకుండా అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

**9వ వార్డు అభివృద్ధి నాధ్యేయం..**

వార్డు ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాననీ,వార్డు అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానని భారీ మెజార్టీతో గెలిపించాలని మన ప్రజలకు విజ్ఞప్తి,"అని బోడ శ్రీకాంత్ అభ్యర్థించారు. వార్డు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది.

# గున్ ముక్ల స్వయంభు శ్రీకడపరాయ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు




**భక్తుల కోరిక కడ తేర్చడానికి గుట్టపై వెలసి కడప రాయుడు అను నామకరణం..**
**స్వామి వారు ఇక్కడ వెలిసి దాదాపు 300 సంవత్సరాలు చరిత్ర..**

**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్03 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,ధన్వాడ మండలం గున్ ముక్ల గ్రామంలో గుట్టపై కొలువు దీరిన స్వయంభు శ్రీకడప రాయవెంకటేశ్వరస్వామి చరిత్రను అర్చకులు నంబి నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా కడప రాయల స్వామి సేవలు గురించి మాట్లాడుతూ...మొట్టమొదట నంబి వంశస్థులు నంబి హనుమయ్య,కుమారుడు తిమ్మయ్య,వారి కుమారుడు నంబి నర్సింలు,వారి కుమారులు నంబి నాగార్జున నలుగురు సోదరులు ఉన్నారని, ప్రస్తుతంనంబి వంశంలో జన్మించిన వారి ఆధ్వర్యంలో గున్మకుల గుట్టపై స్వయంభు శ్రీకడప రాయ వెంకటేశ్వర స్వామి పూజలు నిర్వహిస్తున్నారు.

**-స్వయంభు శ్రీకడప రాయవెంకటేశ్వరస్వామి చరిత్ర వివరాలు..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న కడపగ్రామంలో స్థిరంగా ఉన్న స్వయంభు శ్రీకడప రాయవెంకటేశ్వరస్వామి, తన భక్తులు ఇంత దూరము తమ సన్నిధానానికి రాలేరని,భక్తుల కోసం వారి బాధలు కడ తేర్చడానికి, ఈ ప్రదేశంలో గురు ముఖము గల గుట్ట ఉన్నందున భక్తులకు అందుబాటులో ఉంటుందని,గుట్టపై స్వామి వెలిశారని,దాదాపు 300 సంవత్సరాలు చరిత్ర ఉన్న నంబి వంశస్థులు పూర్వము నుండి ఇప్పటివరకు నంబి వంశస్థుల ఆధ్వర్యంలో స్వామివారి సేవలో ధర్మకర్తలుగ కొనసాగుతున్నారని అన్నారు.ప్రతి సంవత్సరం (మార్గశిర మాసం)12 వ,నెల డిసెంబర్ లో స్వామివారి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు అంగ రంగ వైభవంగా జరుగుతాయని,జాతరలో గుట్టపై భక్తులకు,స్త్రీ, పురుషులకు స్నానపు గదులతో పాటు అన్నివసతులు దేవాలయశాఖ తరపున ఏర్పాటు చేస్తామని గుట్టపైన (పుష్కరిణి) కళ్యాణ మండపం,స్వామి వారి రథోత్సవం, స్వామివారి ఉద్దాలు,భక్తులు దర్శించుకుని వారి కోరికలు నెరవేరాలని బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పల్లకి సేవ,భజనలు,కోలాటాలు ఆటపాటలలో పాల్గొంటారు.ఇది ఇలా ఉండగా సంవత్సరంలో ప్రతి నెలలో వచ్చే పౌర్ణమి రోజు గుట్టపై స్వామి వారి ఆలయప్రాంగణంలో దాతలు క్వింటాల్ బియ్యం వండి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తారని,అందువలన భక్తుల కోరికలు చెల్లిస్తూ, అభయ హస్తంగా వెలిసి నటువంటి శ్రీకడప రాయుడు అని పేరు ప్రసిద్ధిచెంది కొలువుతీరాడని అర్చకులు నంబి నాగార్జున స్వామివారి చరిత్ర సంపూర్ణంగా వివరించారు. స్వామివారు వెలసిన గుట్టలోనూ తనంగా శివాలయ నిర్మాణంజరుగు తుందని పక్కనే నవగ్రహా విగ్రహాల మండపం భక్తులకు అందుబాటులో ఉందని దేవాలయ అర్చకులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ గంగపుత్ర



**కామారెడ్డి,డిసెంబర్03(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ బుధవారం ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పేద ప్రజల కొరకు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్లను కట్టించడం జరుగుతుందన్నారు. 31వ వార్డులో 20 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించడం జరిగినది.అందులో 10 ఇందిరమ్మ ఇండ్లు సగం వరకు పూర్తయ్యాయి.3 ఇండ్లు ఒక వారం రోజుల్లో స్టార్ట్ చేయడం జరుగుతుందని,అలాగే వార్డు పార్టీ ఆఫీస్ లో ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ పాల్గొన్నారు

# ఆర్కేపీ ఓసి పేజ్ 2విస్తరణ కోసం ప్రజాభిప్రాయ సేకరణ

**ఆర్కేపీ శాంతినగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ ధర్నా**



**మందమర్రి,డిసెంబర్03(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో ఆర్కేపీ ఓసి పేజ్ 2విస్తరణ కోసం బుధవారం ప్రజాభిప్రాయం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతినగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ పేస్ 2ప్రజాభిప్రాయ సేకరణ శిబిరం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతినగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించిన తర్వాతనే ప్రమోషన్ విస్తరించాలని డిమాండ్ చేస్తూ పర్యావరణ, ప్రజాభిప్రాయ వేదిక వద్ద బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ. పట్టణానికి సంబంధించిన ప్రజల మౌలిక సదుపాయాలు,స్థానికులకు ఉద్యోగ అవకాశాలు దళారీ వ్యవస్థ లేకుండా,కార్మికుల కుటుంబాలకు గృహ నిర్మాణానికి పట్టాలు ఇచ్చే విషయం, ఇంతకుముందు స్థానిక నాయకుల, అధికారుల నిర్లక్ష్యం వల్ల మూతపడిన అండర్ గ్రౌండ్ మైన్స్ జిఎం కార్యాలయ,టింబర్ యార్డ్ వర్క్ షాప్, సింగరేణి ఉన్నత పాఠశాల ప్రైమరీ స్కూల్ సంబందించిన విషయాలపై అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ. ఓపెన్ కాస్ట్ కు తాము వ్యతిరేకం కాదని,సింగరేణి సంస్థకు ఎల్లవేళల సహకరిస్తామని ఆయన స్పష్టం చేశారు.శాంతినగర్ వాసులకు ఆర్ ఆర్ ప్యాకేజీ తక్షణమే ఇవ్వాలని, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి భూమి కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని కాలనిలోని యువకులకు కాంట్రాక్టు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.శాంతినగర్ కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం కృషి చేస్తుందని అధికారులు కామ ఇవ్వడంతో ఆందోళన విరమించి ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్,సీనియర్ నాయకులు రామిడి కుమార్ నందిపేట సదానందం,కొండ కుమార్,ఆర్నే సతీష్,చంద్ర మోహన్,మాజీ ప్రజాపతి నిధులు ఓదెలు,అనిల్ రావు,జిలకర మహేష్,యువ నాయకులు చంద్రకిరణ్,లక్ష్మీకాంత్,మణికుమార్, అజయ్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



**ఖమ్మం,డిసెంబర్03 (సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీలో బిఆర్ఎస్,సిపిఎం బలపరిచిన 6వా వార్డ్ సభ్యునిగా బట్టు నాగేశ్వరరావు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీతో ఒప్పందం ప్రకారం నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

సూర్య



# చట్టసభల్లో బీసీలకు50శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలి

**జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన..**




**మంచిర్యాల,డిసెంబర్03(సూర్యరేఖ)** రాజ్యాంగ సవరణ ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమని ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. చట్టసభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కేంద్రం ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ...దేశానికి స్వాతంత్రం వచ్చి79 సంవత్సరాలు అవుతున్నా బీసీలకు చట్టసభలలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమని అన్నారు. దేశ జనాభాలో10శాతం లేని అగ్రకులాలే దేశాన్ని రాష్ట్రాన్ని79సంవత్సరాలుగా పాలిస్తున్నారని,దేశ జనాభాలో 60శాతం ఉన్న బీసీలు పాలించబడుతున్నారని, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. పార్లమెంట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36రాజకీయ పార్టీల నుండి 32పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయని,9 రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ బీసీ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టడం లేదో బిజెపి ప్రభుత్వం బీసీ సమాజానికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. గత 40సంవత్సరాలు చట్టసభలలో బీసీలకు50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని,ప్రజాస్వామ్యబద్ధంగా న్యాయమైన మావాటాకై ఉద్యమం చేస్తున్నప్పటికీ మాడిమాండ్ ను కేంద్రంలో ఉన్న గత కాంగ్రెస్ ప్రభుత్వం గాని ఇప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గానీ పెడచెవిన పెట్టడం పట్ల బీసీల పట్ల పూర్తి వివక్షగా భావిస్తున్నామని విమర్శించారు. ప్రజాస్వామ్యం సుస్థిరంగా ఉండాలంటే ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా ఉండాలని,ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఇప్పుడు నడుస్తున్న పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని,లేనిపక్షంలో ఈ అంశాన్ని బీసీ సమాజం దృష్టికి తీసుకెళ్లి బీసీ సమాజం ముందు బిజెపిని దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ బీసీ నాయకులు గజ్జెల్లి వెంకటయ్య షాకపూరి భీమ్ సేన్,ఆరెందుల రాజేశం, అంకం సతీష్ చలిమల అంజయ్య,అంకం సతీష్, పెద్దపల్లి సూరయ్య,రాజన్నచారి,శెట్టిపల్లి గట్టయ్య, ధర్మాజీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువుగా ఉండి,ముఖ్యమంత్రి స్థాయిలో హిందూ దేవతలపై అవహేళనా

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్03(సూర్యరేఖ)** హిందువుగా పుట్టి,ఒక హిందువుగా జీవిస్తూ తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉంటున్న రేవంత్ రెడ్డి మంగళవారం హిందూ దేవతలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనత పార్టీ కార్వాన్ డివిజన్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తూ కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మన దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనత పార్టీ గోల్కొండ జిల్ల ప్రధాన కార్యదర్శులు పడాల అనంత కృష్ణ పాల్గొని దిష్టి బొమ్మ దహనం చేశారుఈ సందర్బంగా పడాల అనంత కృష్ణ మాట్లాడుతూ...ఒక హిందువుగా ఉండి,అది ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మన దేవతలను అవహేళన చేసే విధంగా వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని ఇటువంటి వ్యాఖ్యలు ఇతర మతస్థులకు ధైర్యాన్ని కలిగిస్తూ,హిందూ మతంపై అనవసర విమర్శలు చేసే వాతావరణానికి దోహదపడుతున్నాయన్నారు. ఒ చిన్న యంకర్ నుండి ముఖ్యమంత్రి వరకు హిందూ మతాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం ఒక అలవాటుగాను,ఫాషన్ గా



మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ సమాజం దీనిని గమనించి, ప్రజాస్వామ్య పద్ధతుల్లో వారికి తగిన సమాధానం ఇవ్వాలని పడాల సూచించారు. ముఖ్యమంత్రికి సవాల్ విసురుతు నిజంగా మీకు దమ్ము ధైర్యం ఉంటే ఇదే స్థాయిలో ఇతర మతస్తుల దేవతలపైన అవహేళన చేస్తూ వ్యాఖ్యలు చేసే దమ్ము ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఎవరైనా హిందూ సమాజాన్ని లేదా దేవతలను అవమానించే విధంగా మాట్లాడితే అలాంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కానీ ముఖ్యమంత్రి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.

**-దేవాలయ అర్చకులకు,ఆలయాల కమిటీలకు విజ్ఞప్తి..**

రానున్న రోజులలో హిందూ సమాజంపై గని హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసే ఏ వ్యక్తి అయినా,ఏస్థాయి వారైనా,ఆలయ ప్రవేశాన్ని నిషేదించాలని రేవంత్ రెడ్డిని కూడా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం భద్రాచలం శ్రీరాముల ఆలయం,ఏ ఇతర ఆలయంలోనూ అధికారిక లాంఛనాలతో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనకుండా చూడాలని పడాల అనంత కృష్ణ హితవు పలికారు.

# హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన ఉప్పల్ బిజెపి నేతలు





**ఉప్పల్,డిసెంబర్03(సూర్యరేఖ)** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా హిందూ దేవులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ధర్మారెడ్డి మాట్లాడుతూ...సీఎం హోదాలో ఉండి హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యానాలు చేయడం సరికాదని,ఇలాంటివి మరొకసారి పున్నరావృతం అయితే తగిన బుద్ధి చెబుతామని అన్నారు. డివిజన్ అధ్యక్షులు ఫణీంద్ర మాట్లాడుతూ...హిందూ బంధువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం తగదని ఆరు గ్యారెంటీల అమలు ఏమయ్యాయని,బీసీ రిజర్వేషన్ పేరిట ముస్లింలు బీసీలలో కలపడం అన్యాయమని, మహిళా సోదరీమణులకు ఇచ్చిన మాట నెరవేర్చకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్తారని,ఇంకొకసారి హిందూ దేవి దేవతలపైన ఇటువంటి అనవసరమైన వ్యాఖ్యానాలు చేసినట్లయితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బలవంచారి,డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ ముదిరాజ్,కోశాధికారి దువ్వల రమేష్,సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా,డివిజన్ ఉపాధ్యక్షులు అంజి రెడ్డి, యువమోర్చా నాయకులు ఆడెపురమేష్ మహిళా మోర్చా నాయకురాలు మద్దెల పద్మ, కృష్ణవేణి, బిజెపి సీనియర్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,ఫకీర్,నర్సిరెడ్డి,స్వామిగౌడ్ యువ నాయకులు వెంకటసాయి ముదిరాజ్, జయరాం, వినయ్, విక్రమ్ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత డాక్టర్ మోహన్ నాయక్‌కు సానుభూతి తెలిపిన పార్టీ నాయకులు..



**రామాయంపేట,డిసెంబర్03(సూర్యరేఖ)** రామాయంపేట ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత,లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తల్లి మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనను పరామర్శించారు. సరాఫ్ యాదగిరి, నవీన్, శంకర్,ప్రకాష్ తదితర నాయకులు డాక్టర్ మోహన్ నాయక్‌ను ప్రత్యక్షంగా కలిసి అమ్మగారి వివరాలు తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నేతలతోపాటు కార్యకర్తలు,గ్రామస్థులు కూడా పాల్గొని మోహన్ నాయక్ కుటుంబానికి ధైర్యం తెలియజేశారు.

## రైతులు ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గుచూపాలి..



**నిజాంపేట,డిసెంబర్03(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా ఉన్న చేలు ఆయిల్ పామ్ పంట సాగుకు చాలా అనుకూలమైనవి మండల వ్యవసాయ అధికారి సోమలింగరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయిల్ ఫామ్ మొక్క నాటిన 4 సంవత్సరాల తర్వాత స్థిరమైన ఆదాయం పొందవచ్చు..అలాగే సబ్సిడీతో డ్రిప్ సౌకర్యంతో పాటు మొక్కలకు అంతర్ పంటల సాగు కొరకు డబ్బును పొందవచ్చని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలన్నారు. అలాగే నిజాంపేటకు చెందిన ఎనుముల రాజబాబు మూడు సంవత్సరాల వయసుగల ఆయిల్ ఫామ్ తోటను సందర్శించి రైతుకు తగు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత,మౌనిక,ఆయిల్ ఫామ్ కంపెనీ ఆఫీసర్ కృష్ణ, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం..




**నిజాంపేట,డిసెంబర్03(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి సాంగనియాదగిరి హాజరయ్యారు. దివ్యాంగ విద్యార్థుల యొక్క హక్కులు,తల్లిదండ్రుల బాధ్యతల గురించి చక్కగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాలలో అందించే వివిధ రకాల సదుపాయాలను వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజయ్య,రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాకు వెంకటేష్ యాదవ్ శుభాకాంక్షలు..



**నాంపల్లి,హైద్రాబాద్, డిసెంబర్ 03(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా జన్మదినం సందర్భంగా తెలంగాణ భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ జేపీ నడ్డా నేతృత్వంలో బీజేపీ జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జేపీ నడ్డా ఇలాంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని వెంకటేష్ యాదవ్ కోరారు..

# మహాధర్నాకు కదిలిన.. రామాయంపేట జర్నలిస్టు నేతలు




**రామాయంపేటడిసెంబర్03(సూర్యరేఖ)**జర్నలిస్ట్ల సమస్యల సాధనకై మెదక్ జిల్లా రామాయంపేట జర్నలిస్టులు హైదరాబాద్ లో జరిగే మహాధర్నకు బుధవారం తరలి వెళ్లారు. టీయుడబ్ల్యూజే (ఐజేయూ)ఆధ్వర్యంలో ఉదయం బయలుదేరి నగరంలోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కార్యాలయం వద్ద ధర్నాలో పాల్గొన్నారు.వెళ్లిన వారిలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ)రామయంపేట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్. ప్రధాన కార్యదర్శి,రాగి లింగం, భైరవరెడ్డి. నిజాంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అజ్గర్, తుజాల శ్రీనివాస్ గౌడ్,బోయిని రాజు,రాచపల్లి సురేష్, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీని కలిసి రామాయంపేట నిజాంపేట మండలాల్లో విలేకరుల ఇళ్ల స్థలాలపై చర్చించారు.

# కూకట్‌పల్లి టౌన్ ప్లానింగ్‌లో ఎన్‌సీఏ ఇంజనీర్ల హద్దుమీరు హవా

**జిహెచ్ఎంసి చట్టాలు పక్కనపెట్టి ఎన్‌సీఏ ఇంజనీర్లే కలెక్టర్ లా వ్యవహరిస్తున్నారన్న ప్రజల ఆగ్రహం..**

**డిసి,ఏసిపి,టిపిఓ అధికారుల పేరుకే ఉన్న హోదాలు..అసలు అధికారాలన్నీ ఎన్‌సీఏ చేతుల్లోనే**


**ఎవరైనా ప్రశ్నిస్తే ఎక్కువ మాట్లాడొద్దు..నా కులం తెలుసా.? కేసులు పెడతాను అంటూ బెదిరింపుల పరంపర**

**ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారిని చెమటలు పట్టేలా ఉనికిస్తున్న ఎన్‌సీఏ ఇంజనీర్లు..**

**కూకట్‌పల్లి జిహెచ్ఎంసి ఆఫీసు అంటే ప్రజలకు భయం..అడుగు పెట్టడానికి కూడా వెనుకాడుతున్న పరిస్థితి**

**ఈ అక్రమ ఆనార్కీపై జోనల్ కమిషనర్ మౌనం ఎందుకు.? ప్రజల్లో పెద్ద ప్రశ్నార్థకం.!**

**కూకట్ పల్లి,డిసెంబర్03(సూర్యరేఖ)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమ నిర్మాణాల కట్టడికి సిబ్బంది ఉండేవారు.ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ లో సిబ్బంది లేక అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ లేక అక్రమ నిర్మాణాలు ఏదేచ్ఛగా కొనసాగుతున్నాయి. గతంలో చైనుమెన్ సిబ్బంది ఉండేవారు.వారిని కొన్ని కారణావల్ల ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోని నగరంలో చైనామెన్ సిబ్బందినీ తొలగించి జిహెచ్ఎంసిలోని ఆయా విభాగాలలో సర్దుబాటు చేశారు.అప్పటినుంచి మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసిలలో వేగవంతగా అక్రమ భవనాల నిర్మాణం పెరుగుదలతో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో ఇంజినీర్ల లోపం ఉండొచ్చని భావించి గత ప్రభుత్వం 2019లోనే (ఎన్.సీ.ఏ ) నేషనల్ అకాడమీ నిర్మాణం రంగానికి సంబంధించి శిక్షణ సైట్ ఇంజనీరింగ్ వంటివి నిర్వహించే ఒక ప్రభుత్వ సంబంధిత సంస్థ నుంచి టౌన్ ప్లానింగ్ విభాగంలో, కొత్త నిర్మాణాల అనుమతులు,లేఔట్ అప్రూవల్, భవనాల ప్లాన్ లు సరైనదా.? కదా.?అని పరిశీలించడం కొత్త నిర్మాణాలపై పర్యవేక్షణ చెయ్యడం కోసం ఉపయోగించుకు నేలా అవుట్ సోర్సింగ్ ఉద్యోగం నియమిస్తూ టౌన్ ప్లానింగ్ విభాగంలో పర్యవేక్షణ సిబ్బందిగా (ఎన్.సీ.ఏ ) న్యాక్ ఇంజనీర్లను ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు బాగానే ఉన్నప్పటికి న్యాక్ ఇంజనీర్లుగా అవుట్సోర్సింగ్ సిబ్బందిని నియమింగా గత కొద్ది కాలంలో అవుట్ సోర్సింగ్ సిబ్బంది పని తీరుపై నగర ప్రజల్లో ఆందోళనలతో పాటు భయం కూడా పెరిగింది. అక్రమ నిర్మాణాలను ఫోటోలు తీసి ఆఫీస్ లో సిస్టంలో అప్లోడ్ చేసి సంబంధిత అధికారికి తెలిపావాల్సి ఉన్న డ్యూటీ నాక్ ఇంజనీర్ పని..అయితే ఈ పనిని వదిలేసి ఎక్కడ అక్రమ నిర్మాణం ఉంటే అక్కడికి వెళ్లి డబ్బులు వసూలు చేసుకుని.! వెళ్లిపోవడం వారి రోజువారి డ్యూటిగా మారింది.దీంతో అక్రమ నిర్మాణాల జోరు పెరిగింది.న్యాకు ఇంజనీర్ రావడం నిర్మాణం దారుడుతో మాట్లాడుకుని డబ్బులు దండుకొని.! పోవడం వారి విధిగా మారింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ధిక్కరిస్తూ పైఅధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా టౌన్ ప్లానింగ్ చట్టాలను పక్కనపెట్టి వారి విధులను ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తాయి. గ్రేటర్ హైదరాబాద మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి విభాగంలోనే అతి పెద్ద జోనల్ విభాగం కూకట్ పల్లి జోన్ అని చెప్పుకోవచ్చు. ప్రభుత్వం తీసుకున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వం ఉద్యోగులుగా చలామణి అవుతూ టౌన్ ప్లానింగ్ ఏసిపి,సిటిపిఓ అధికారులు ఎవరు వచ్చిన అవుట్సోర్సింగ్ సిబ్బంది కను సన్నాళ్లలోనే నడవలసి రావడంతో వారిది ఆడింది ఆటగా పాడింది పాటగా నడుస్తూ వస్తుంది.టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమ సంపద.! సంపాదించుకోవచ్చు ఇది మంచి అవకాశం ఉద్యోగం ఉంటే ఉంటుంది. పోతే పోతుంది.పోతే పోనిలే అవుట్ సోర్సింగ్ ఉద్యోగానికి షాట్ కట్ ఉద్యోగంగా మార్చేసి అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ చేయకపోవడం పైఅధికారుల దృష్టికి తీసుకోవెళ్ల ఫైళ్ళను గోప్యంగా ఉంచడం పైఅధికారులను తెలియకుండానే గుట్టు చప్పుడుగా కేవలం డబ్బులు కోసమే ఉద్యోగాల్లో చేరినట్టుగా వ్యవహరిస్తున్నా పని తీరుపై ఎన్నో అనుమానాలుగా చెప్పకనే చెప్పుకోవచ్చు. కూకట్‌పల్లి జోనల్ విభాగం సర్కిల్-24లో (ఎన్.సీ.ఏ )అవుట్ సోర్సింగ్ సిబ్బంది పని తీరుపై బాలానగర్ ఓల్డ్ బోయిన్ పల్ల డివిజన్ లలో స్థానికులు ఆందోళనలు చెందుతున్నారని విశ్వసనీయ సమాచారంతో తెలుస్తుంది.సర్కిల్-24 పరిధిలో పనిచేస్తున్న (ఎన్.సీ.ఏ)అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పని తీరు పట్ల స్థానిక నివాసితులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ప్రాంతంలోని పలువురు పౌరులు, (ఎన్.సీ.ఏ )సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యం చూపుతున్నారని అనుమతుల పరిశీలన, భవనాల తనిఖీల పేరుతో లంచాలు.! తీసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. స్థానికుల




అభిప్రాయం ప్రకారం అనుమతులపై స్పష్టత కోసం వెళ్లే పౌరులు సరైన స్పందన పొందడం లేదని,కొంతమంది సిబ్బంది అనవసరంగా ఫైళ్లను ఆలస్యం చేసి,వ్యవహారం చేయాలి అనే సంకేతాలు ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు.మాకు చిన్నపాటి నిర్మాణ అనుమతి కోసం కూడా పలు సార్లు సర్కిల్ కార్యాలయానికి తిరిగి రావాల్సి వస్తోంది. కొంతమంది సిబ్బంది ఇబ్బందులు పెంచి లంచం కోసం.!ఒత్తిడి చేస్తున్నట్టు అనిపిస్తోంది అని ఓ స్థానికుడు తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.అదే విధంగా కొందరు స్థానికులు అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాల పై సకాలంలో చర్యలు తీసుకోవడంలో కూడా నిర్లక్ష్యంగా కనిపిస్తోందని,అధికారిక గ్రీవెన్సులపై సిబ్బంది స్పందన ఆలస్యమవుతోందని అంటున్నారు.ఈ వ్యవహారాలపై పలుమార్లు పైఅధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారుల నుంచి ఈ ఆరోపణలపై ఇంకా అధికారిక స్పందన రాలేదని తెలుస్తోంది.అయితే, పౌరులు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అవినీతి పాల్పడుతూ విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్న (ఎన్.సీ.ఏ)అవుట్ సోర్సింగ్ సిబ్బందిలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పట్టణాభివృద్ధి కీలకమైన ఈ ప్రాంతంలో పారదర్శకత,పౌర సేవ, బాధ్యతాయుత వ్యవహారం అత్యంత అవసరమని స్థానికులు అభిప్రాయం పడుతున్నారు..

## కనకదాస 538వ జయంతికి ప్రముఖుల ఆహ్వానం..

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్ 03(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధి జియాగూడ డివిజన్ లోని మున్సిపల్ గ్రౌండ్ లో ఈ నెల7వ తేదీ ఆదివారం నిర్వహించు 538వ కనకదాస జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతోందని మల్లన్న కురుమ సంఘం అధ్యక్షులు హెచ్.హనుమాన్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి,మల్లన్న కురుమ సంఘం ఉపాధ్యక్షులు ప్రభు పూజారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.కనకదాస జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్,తో పాటు బీజేపీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్,బీజేపీ అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చీర శ్రీకాంత్,భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు



సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ లకు ఆహ్వాన పాత్రలను అందజేసి మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కె.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవుళ్లను అవహేళన చేసిన ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దహనం.



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్ 03(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం జియాగూడ డివిజన్ పరిధిలో జియాగూడ డివిజన్ అధ్యక్షులు ఎస్. జగదీష్ యాదవ్ అధ్యక్షతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు ఉమా మహేందర్ పాల్గొని దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి హిందూ మతాన్ని,హిందూ దేవుళ్లను అవహేళన చేసేలా వ్యాఖ్యలు చేయడం హిందూ సమాజాన్ని బాధించిందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లాభాల కోసం దేవుళ్లను ఆటబొమ్మలా వాడుకుంటున్న రేవంత్ రెడ్డి వైఖరిని ప్రజలు సహించరని హెచ్చరించారు. ఇకపై హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని అధిష్టానం మెప్పు కోసం చేస్తున్న రాజకీయ అహంకారం ప్రజల తీర్పుతో ముగుస్తుందని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సురేందర్ శివకుమార్ యాదవ్,జే. లక్ష్మీనారాయణ,మాధవి,రమేష్ చౌగ్లే, సంతోష్, నరేష్,వెంకటేష్ యాదవ్,సాయి కిరణ్,రామ్ కుమార్,మనీష్ జైన్ బాబురావు సురేష్,జగదీష్,సతీష్,మురళి,హేష్ యాదవ్,శివ తదితర బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలాజీ ఎంక్లేవ్ పార్కులో బోర్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్



**ఉప్పల్,డిసెంబర్03(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ లోని బాలాజీ ఎంక్లే ఉద్యానవనంలో బాలాజీ ఎంక్లేవ్,రాఘవేంద్రనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి నూతన వాటర్ బోరు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన పార్కు పనులలో భాగంగా వాటర్ బోర్ పనులను బుధవారం ప్రారంభించినామని వీలైనంత త్వరలో కాంట్రాక్టర్ తో పార్కులో అన్ని వసతులు పూర్తి చేయిస్తానని, ప్రజలకు అందుబాటు అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,ఓంకార్ సింగ్,రమణగుప్తా, శంకర్ రాఘవేంద్రనగర్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, యాకూబ్ రెడ్డి,రాఘవేంద్రనగర్‌బి2అధ్యక్షులు ప్రొఫెసర్ రాములు,అడ్వకేట్ శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, శ్యామ్, అర్టికల్చర్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బాలు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్..



**బెల్లంపల్లి,డిసెంబర్03(సూర్యరేఖ)** తాండూరులో జిన్నింగ్ మిల్లులను బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి పరిశీలించారు.పత్తి పంటను రైతుల నుంచి పూర్తిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పత్తి పంట భారీగా దెబ్బతిందని,పెట్టిన పెట్టుబడికీ వసూలు రాకుండా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన తెలిపారు.కౌలు రైతుల పంటను ఎకరానికి నాలుగు క్వింటాలకే పరిమితం చేసి కొనుగోలు చేస్తామంటూ అధికారులు చెప్పడం,తేమ పేరుతో ధరలో కోత విధించడం అన్యాయమని పేర్కొన్నారు. రైతులు ప్రైవేటు వ్యాపారులకు అమ్మితే కేవలం 6,500 రూపాయలు మాత్రమే లభిస్తుండటంతో మరింత నష్టపోతున్నారని తెలిపారు.సీసీఐ, మార్కెటింగ్ శాఖ అధికారులను కలిసి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పులగం తిరుపతి,శేషగిరి రావు,భరత్ కుమార్,కృష్ణ దేవరాయలు,పుట్ట కుమార్,శ్రవణ్ కుమార్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ స్వరూప్ నగర్ లో రూ.98 లక్షలతో చేపడుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్,డిసెంబర్ 03(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే బుధవారం పరమేశ్వర్ రెడ్డి రెడ్డి ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు.సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో రూ.98 లక్షలతో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను డి.ఈ.వినీల్ గౌడ్,ఏఈ రాజ్ కుమార్ లతో కలిసి పరిశీలించారు.ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లోసౌత్ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి రమణయ్య ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈగ ఆంజనేయులు,ప్రతాప్ రెడ్డి గారు సల్లా ప్రభాకర్ రెడ్డి,రామ్ రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి మంద మురళి కృష్ణ రెడ్డి,తుమ్మల రాజేందర్ రెడ్డి,హరీష్ రెడ్డి,నరేష్, సురేందర్రావు బసిరెడ్డి,జాల శీను నారాయణరావు నంగి శ్రీను వినోద్,హరీష్ రెడ్డి భాష మెకానిక్ యాదగిరి రాజు పప్పుగుత్తుల రాజు మేనేజర్ శీను, బ్రహ్మయ్య జగన్నాద్,పటేల్ కృష్ణస్వామి అబ్దుల్ కరీం హుస్సేన్ బి,కాజున్ బి తదితరులు పాల్గొన్నారు.

# ట్రెజరీ ద్వారా విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు జీతాల చెల్లింపు ప్రతిపాదన చెయ్యొద్దు


ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బోధన,బోధనేతర ఉద్యోగ సంఘాల నేతల నిరసన..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతినెల ఒకటో తేదీనే విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని డిమాండ్.




**రాజేంద్రనగర్,డిసెంబర్03(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించే ప్రతిపాదన చెయ్యొద్దంటూ విశ్వవిద్యాలయ బోధన,బోధనేతర,టైంస్కేల్, ఔట్సోర్సింగ్,తదితర ఉద్యోగ సంఘాల నేతలు బుధవారం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయాల ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని వారు ఆర్థిక శాఖను ఈ సందర్భంగా కోరారు.రాజేంద్రనగర్లోని వ్యవసాయ కళాశాల లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రాంగణంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బోధనా సంఘం నేతలు డాక్టర్ కమలాకర్,డాక్టర్ సౌజన్య, బోతనేతర ఉద్యోగ సంఘాల నాయకులు ఏం.రాజు, జయరాం పరమేష్ సంజీవరెడ్డి సులోచన శ్రీనివాస్ సునీత ప్రవీణ జమీర్ క్రాంతి నరసింహ ప్రశాంత్ పెంటన్న తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయ ఆవరణలో అయ్యప్ప ఉత్సవ విగ్రహం ఏర్పాటు







ఘనంగా అయ్యప్ప18వ మహాపడిపూజ మహోత్సవం..

**నిజాంపేట,డిసెంబర్03(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ సన్నిధి ఆవరణలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాన్ని గురుస్వామి బ్రహ్మశ్రీ బాలు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విగ్రహాన్ని ప్రతిష్టించారు. అలాగే గురుస్వామి రామచంద్రం18మహాపడిపూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలు చేపట్టి అయ్యప్ప స్వాముల భజన సంకీర్తన మధ్య ఆహరిహర పుత్రునికి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం అయ్యప్ప స్వాములు అన్నదాన ప్రసాదాన్ని ఆటపాటల మధ్య స్వామివారికి నైవేద్యాన్ని ప్రసాదించి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా గురుస్వామి నవీన్ రెడ్డి మాట్లాడుతూ...అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయ ఆవరణలో దాతల సహకారంతో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని,ఇదే స్ఫూర్తితో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కంకణ బద్దులమవుతాం అన్నారు.ఆ హరిహర పుత్రుని అనుగ్రహం గ్రామ ప్రజలపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు రంజిత్ గౌడ్, బాలకృష్ణ,నాయిని వెంకటేశం,యాదగౌడ్,దేశెట్టి సిద్ధ రాములు,కన్నె స్వామి పంజా విజయ్ కుమార్ అందే కొండల్ రెడ్డి,బాల్ రెడ్డి రాజిరెడ్డి తిరుపతిరెడ్డి, ధనుంజయ పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పరిష్కారానికి హైదరాబాద్ కు తరలిన జర్నలిస్టులు

**నిజాంపేట,డిసెంబర్03(సూర్యరేఖ)** జర్నలిస్ట్ ల సమస్యల సాధనకై నిజాంపేట,రామాయంపేట జర్నలిస్టులు హైదరాబాద్ లో జరిగే మహాధర్నకు బుధవారం తరలి వెళ్లారు.టీయుడబ్ల్యూజే (ఐజేయూ)ఆధ్వర్యంలో ఉదయం బయలుదేరి నగరంలోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కార్యాలయం వద్ద ధర్నాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీని కలిసి నిజాంపేట,రామాయంపేట మండలాల్లో విలేకరులకు అక్రిడేషన్,ఇళ్ల స్థలాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ)రామయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి,రాగి లింగం,నిజాంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అజ్గర్, తుజాల శ్రీనివాస్ గౌడ్,బోయిని



రాజు,రాచపల్లి సురేష్,తదితరులు ఉన్నారు.

## హిందూ దేవుళ్లను కించపరిచిన రేవంత్ క్షమాపణ చెప్పాలి..



**బెల్లంపల్లి,డిసెంబర్ 03(సూర్యరేఖ)** హిందూ దేవుళ్లను అవమానించారని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బెల్లం పల్లి,తాండూరు ప్రాంత బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు బెల్లంపల్లిలో దిష్టిబొమ్మ దహనం,తాండూరులో రాస్తారోకో నిర్వహించారు. నిరసనలో బీజేపీ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్,పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి,మండల అధ్యక్షులు భరత్ కుమార్,పులగం తిరుపతి శేషగిరి, కృష్ణదేవరాయలు,జిల్లా కౌన్సిల్ శ్రవణ్ కుమార్,పుట్ట కుమార్, నర్సింగ్ నల్లుల సంగీత కళావతి సుమ నవీన్ ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ పరిధిలో రూ.1.31 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, డిసెంబర్03(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలో వెంకటరమణ కాలనీలోని పార్కులో రూ.81లక్షలతో అభివృద్ధి పనులకు బ్రహ్మపురి కాలనీ,వెంకటరమణకాలనీలో సుమారు రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ దేవేందర్,తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకువస్తూ అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. మల్లాపూర్ డివిజన్ ప్రజలు తనకు దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.డివిజన్ అభివృద్ధి కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవెచ్ఎంసి కాప్రా సర్కిల్ డి.ఈ.ఈ. రూపా, ఏ.ఈశ్రవంతి,కాలనీవాసులు రాపోలు సతీష్,ఉపేందర్ రావు,శ్యామ్ సుందర్ రెడ్డి, హరీష్ రెడ్డి,వీరేశ్,స్థానిక నాయకులు తిగుళ్ల శ్రీనివాస్, కుంటి కృష్ణ,బోదసు లక్ష్మీనారాయణ,తండా వాసుగౌడ్,నాగరం బాబు, అల్లాడి కృష్ణయాదవ్, భూమండ్ల శ్రీశైలం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్ బీఆర్ఎస్ వి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్,డిసెంబర్03(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ సర్కిల్ బీఆర్ఎస్ వి నూతన అధ్యక్ష,కార్యదర్శులకు,కమిటీ సభ్యులను బుధవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... నియోజకవర్గం బీఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడు వినయ్ కుమార్ యాదవ్ కార్యదర్శి వరుణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు చంద్రధర్,కమిటీ సభ్యులను ఎన్నుకోవడం ఎంతో శుభ పరిణామని,ప్రతి ఒక్కరూ పార్టీకి అంకితభావంతో పనిచేయాలని,కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ వి జిల్లా కమిటీ సభ్యులు హేమనాథ్ రెడ్డి, నియోజకవర్గం నాయకులు అభినవ్ సుజిత్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వార్డు సభ్యుల జాబితా విడుదల..




**నిజాంపేట,డిసెంబర్03 (సూర్య రేఖ)** ఎంపీడివో కార్యాలయంలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో 30నుండి 2వరకు స్వీకరించిన నామినేషన్ లను బుధవారం స్ర్కూటినీ అనంతరం మండలం లోని16గ్రామ పంచాయతీల వారిగా చెల్లుబాటు అయిన నామినేషన్ లను కౌంటర్ ల వారిగా పబ్లిష్ చేయడం జరిగిందని ఎంపీడివో రాజిరెడ్డి తెలిపారు.అలాగే మూడు రోజుల నామినేషన్ ప్రక్రియలో 72సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.340 వార్డు మెంబర్లకు గాను ఒక్కరు వార్డు సభ్యుని రిజెక్ట్ అయ్యారని తెలిపారు.దీనిలో నాలుగు కౌంటర్ ల రిటర్నింగ్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్,లు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టియుసి నాయకులు





**ఉప్పల్,డిసెంబర్03(సూర్యరేఖ)**మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తోటకూర వజ్రేష్ యాదవ్ ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఐఎన్టియుసి, కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఐఎన్టియుసి ఉమ్మడి రాష్ట్రం స్టేట్ సెక్రటరీ కరుణాకర్ నాయుడు,ఐఎన్టి యుసి జిల్లా అధ్యక్షులు కే.పని కుమార్,కెపిహెచ్ బి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు పొడుగు అప్పారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరావు రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘం గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతిచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి నాయకులు మాట్లాడుతూ...జిల్లాలో కార్మిక సంఘాల మద్దతు పూర్తిగా ఉంటుందని వజ్రేష్ యాదవ్ కు తెలిపారు. జిల్లాలో పార్టీ ప్రతిష్ట కోసం తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు.

# పక్కాగా నామినేషన్ల ప్రక్రియ





**ఎన్నికల సంఘం నియమాలు తప్పనిసరిగా అమలు చేయాలి..**

**సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్**

**రామయంపేట,డిసెంబర్ 03(సూర్యరేఖ)** పక్కగా నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలని,ఎన్నికల సంఘం నియమాలను పాటించాలని సాధారణ పరిశీలకులు భారతి లక్పతినాయక్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి బుధవారం నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. రామాయంపేట,నార్సింగ్ మండల కేంద్రాలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో నామినేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. రిజిస్టర్లు పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏరోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ,జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని,నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా,పై అధికారులను సంప్రదించాలని సూచించారు.

# హిందూ దేవిదేవతలను అవమానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి





**పోతగాని గోపాల్ గౌడ్**

**ఉప్పల్,డిసెంబర్03(సూర్యరేఖ)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హిందువులపై,హిందూ దేవిదేవతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నాచారం డివిజన్ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ...హిందూ దేవి దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి బేసరత్తుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చరాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్,మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్,మల్కా ప్రకాష్ పాదం వెంకటేష్ చంద్రమౌళి,నవీన్ గౌడ్ వెంకట్ నాయక్, ఆర్.కె.నాయుడు,చిల్లా అశోక్,



వెంకటేశ్వర్లు సురేందర్,శేఖర్ గుప్త కృష్ణ,శ్రీనివాస్ యాదవ్,ఆనంద్ కుమార్, కౌశిక్ బాలకృష్ణ విరూపాక్షి నవీన్ రెడ్డి,శేఖర్ మంజులవాణి కళావతి పార్వతి మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు,హిందూ బంధువులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కాల్ టెక్స్ అండర్ బ్రిడ్జి సమస్యపై ఎమ్మెల్యేకు వినతిపత్రం..





**బెల్లంపల్లి,డిసెంబర్ 03 (సూర్య రేఖ)** గత పది సంవత్సరాలుగా కాల్ టెక్స్ ఏరియాలోని రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేయబడటంతో హనుమాన్ బస్తీ, రాంనగర్, అశోక్‌నగర్,బజార్ ప్రాంత ప్రజలు, వర్తకులు మెకానికులు చిరు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాకపోకలు నిలిచిపోవడంతో స్థానికుల ఉపాధి దెబ్బతినిపోయి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని తెలుసుకున్న టీపీసీసీ ఒబిసి స్టేట్ వైస్ చైర్మన్, 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్,12వ వార్డు మాజీ కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్ ఈనెల రెండవ తేదీ కాల్ టెక్స్ అండర్ బ్రిడ్జి వద్ద పరిస్థితులను పరిశీలించి రాకపోకలు సులభం కావడానికి అత్యవసర మరమ్మతులు చేయించారు. బుధవారం మూడవ తేదీ కాల్ టెక్స్ వర్తకులు, వ్యాపారులు,మెకానికులు,చిరు వ్యాపారస్తులతో కలిసి వీరు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిని క్యాంప్ ఆఫీస్‌లో కలిసి అండర్ బ్రిడ్జిని పూర్తిగా తెరవాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత రైల్వే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రాకపోకలు పునరుద్ధరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. కార్యక్రమంలో కాల్ టెక్స్ ఏరియాలోని వర్తకులు,వాణిజ్య వ్యాపారులు, మెకానికులు,చిరు వ్యాపారస్తులు స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గామాత దేవాలయ నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,డిసెంబర్ 03(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ కే.ఎల్.రెడ్డినగర్ కాలనీలోని శ్రీదుర్గామాత దేవస్థానంలో జరుగుతున్న నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి అశీస్సులు తీసుకుని అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు కేఎల్.రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ దేవుళ్లపై సీఎం వ్యాఖ్యలు తగవు..

**హిందువు దేవుళ్లను సీఎం రేవంత్? అవహేళన చేయడం అహంకారమే..**

**బీజేపీ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్-1అధ్యక్షులు గోదా పాండు యాదవ్**



**రాజేంద్రనగర్,డిసెంబర్03 (సూర్యరేఖ)** ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లపై మాట్లాడిన తీరు అభ్యంతరకరమని బీజేపీ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్-1అధ్యక్షులు గోదా పాండుయాదవ్ అన్నారు. హిందూవులు ఆరాధించే దేవుళ్లపై బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి మాటలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హిందూవులకు సంబంధించిన దేవీదేవతలను అవహేళన చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకారపూరితంగా మాట్లాడారని వివరించారు. ఒక హిందువుగా ఉంటూ,హిందువుల మీద,దేవతల మీద రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. ఇటీవలే జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో కూడా ఓట్ల కోసం దిగజారి కాంగ్రెస్ అంటే ముస్లింలు ముస్లింలు అంటే కాంగ్రెస్ అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడారన్నారు. మజ్లిస్? సహవాస దోషంతో హిందువుల మీద,దేవీ దేవతల మీద బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కూడా హిందువులంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది. హిందువుల శక్తి ఏంటో రేవంత్ రెడ్డికి,యావత్ కాంగ్రెస్ పార్టీకి తెలియజేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఏ ఓట్లతో అధికార పీఠమెక్కి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారో, ఆఓట్లతోనే కాంగ్రెస్ పార్టీకి పట్టిన మైకాన్ని,అహంకారాన్ని వదిలించాలి. అధికార పీఠం నుంచి దించేయాలి. అందుకు తెలంగాణలోని హిందువులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కూడా హిందువులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. హిందువుల శక్తి ఏంటో రేవంత్ రెడ్డికి,యావత్ కాంగ్రెస్ పార్టీకి తెలియజేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఒక హిందువుగా ఉంటూ,హిందువులపై,దేవీ దేవతల మీద ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. ఏ ఓట్ల కోసం అయితే అధికార పీఠమెక్కి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారో ఆ ఓట్లతోనే రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి పట్టిన మైకాన్ని,అహంకారాన్ని వదిలించాలన్నారు. అధికార పీఠం నుంచి దించేయాలని,అందుకు తెలంగాణలోని హిందువులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# నాచారం డివిజన్లో రూ.1.85 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,డిసెంబర్ 03(సూర్యరేఖ)** నాచారం డివిజన్ లో రూ.1.85 కోట్ల అభివృద్ధి పనులకు బుధవారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,తో కలిసి పనులు ప్రారంభించారు. అన్నపూర్ణకాలనీ సీసీ రోడ్డు రూ.30 లక్షలు,ఇంద్రనగర్, 1వ ఎడమ వీధిసీసీ రోడ్డుకు రూ.30 లక్షలు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లేన్ రోడ్డు రూ.37లక్షలు,స్నేహపురి కాలనీ పార్కు ఫెన్సింగ్ కు రూ.20లక్షలు, శ్రీనగర్ కాలనీ పార్కు ఫెన్సింగ్ పనులకు రూ.10 లక్షలు,బాబానగర్ లోని రెడ్డి సమాధి వాటిక అభివృద్ధి పనులకు రూ.58.5 లక్షల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కార్పొరేటర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... నాచారం డివిజన్లో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరలో పూర్తయ్యేలా అవసరమైన నిధులు తీసుకు వస్తున్నట్లు తెలిపారు. కాప్రా సర్కిల్లో నాచారం డివిజన్ కు అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్పొరేటర్ శాంతిసాయి జన్ మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీలను 80 శాంతం పూర్తి చేసినట్లు మిగతా 20 శాతం పనులను త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ.బాలకృష్ణ, ఏఈ.వినీత్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిఖని గనిని రక్షించుకుందాం





కార్మికుల పోరాటాలకు సిద్ధం

**బెల్లంపల్లి,డిసెంబర్03(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గనిలో ఉత్పత్తి 28రోజులుగా నిలిచిపోయిన నేపథ్యంలో అత్యవసర గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి సింగరేణి కార్మికుల సంఘం (ఏఐటీయూసీ)సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సంవత్సరాలుగా లాంగ్ వాల్ ప్రాజెక్టు పేరిట జరుగుతున్న పనుల్లో అధికారులు సమన్వయం లేకపోవడం,యంత్రాల ఎంపికలో తప్పిదాలు,బెల్ట్ ఎరెక్షన్ లో లోపాలు,నీటిమోడు సమస్యలు,పర్యవేక్షణలో నిర్లక్ష్యం కారణంగా గని నష్టపోయిందని విమర్శించారు.అధికారుల అహంకారం ప్రైవేట్ కాంట్రాక్టర్ తో సమన్వయ లోపం వల్ల ఉత్పత్తి పూర్తిగా ఆగిపోయిందన్నారు. సింగరేణి ఉన్నత యాజమాన్యం తక్షణమే లాంగ్ స్టాండింగ్ లో పనిచేస్తున్న తప్పిదాధికారులను బదిలీ చేసి,అనుభవం ఉన్న సిబ్బందిని నియమించి, సరిపడా సామగ్రి అందించాలన్నారు. గనిలో నీటిమోడు, బెల్ట్ ఎరెక్షన్ సమస్యలు,పని దారులలోపం వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని కోరారు.శాంతిఖని గనిలో సుమారు 200 మిలియన్ టన్నుల బొగ్గు ఉన్నదని,ఈ గనిని ప్రైవేట్ కాంట్రాక్టర్ చేత కాకుండా సింగరేణి కార్మికుల చేతే నడిపించాలని బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేశ్ తెలిపారు.గని పరిరక్షణ కోసం కార్మికులు,కార్మిక కుటుంబాలు ట్రేడ్ యూనియన్లు,రాజకీయ పార్టీలు పోరాటాల కు సిద్ధమవాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో చిప్ప నరసయ్య మంతెన రమేష్, మీనగు లక్ష్మీనారాయణ రాజేందర్, శాంతిఖని సేఫ్టీ కమిటీ సభ్యులు,మైన్స్ కమిటీ సభ్యులు దేవాలయ కమిటీ, క్యాంటీన్ కమిటీ సభ్యులు కాశీపేట మైన్ మైన్స్ కమిటీ,దాడి రమేష్, మహంకాళి సంతోష్,రత్నం ప్రవీణ్,పొట్ల రాయ లింగు,భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్,బొంకురి రామచందర్, శ్రీకాంత్, తదితరులు.

# మహిళల రక్షణ,భద్రత కోసం మఫ్టీలో 'షిటీమ్స్' నిఘా

సోషల్ మీడియా మద్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలి..

పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల,డిసెంబర్03(సూర్యరేఖ)** మహిళలు,యువతుల రక్షణ కోసమే షీటీం ఉందని, మహిళల రక్షణ,భద్రత పోలీసు బాధ్యతలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో షీటీమ్స్ స్కూల్, కళాశాలలు ఆఫీస్ లు ముగిసే సమయానికి స్కూల్స్ కళాశాల,బస్టాండ్ ప్రధాన కూడళ్ళ వద్ద ఎక్కువగా బాలికలు,మహిళలు ప్రయాణాలు చేసే సమయంలో వారిని ఏవైనా ఇబ్బందులు పెడుతున్నారా అని క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య సాధారణ జనాల వలె మఫ్టీలో ఉంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళల రక్షణ కోసమే షీటీం పని చేస్తుందని, కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్ ఈవ్ టీజింగ్,పోక్సో కేసు,గుడచ్,బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు,డ్రగ్స్,బాల్య వివాహాలు,మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.సమస్య వచ్చినప్పుడు 100కు డయల్ చేస్తే తక్షణమే స్పందిస్తామన్నారు.టీసేఫ్ యాప్,మహిళల భద్రత, రక్షణ చర్యలు,తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్నామని వివరించారు.షీటీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని ఆన్లైన్ క్యూఆర్ కోడ్, వాట్సాప్ ద్వారా కూడా పిర్యాదులు స్వీకరిస్తామన్నారు.ఎవరైనా వేధింపులు అసభ్య ప్రవర్తన,మాట్లాడడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాలికలు మహిళలు ఎక్కడ ఉన్నా భద్రతగా ఉండటం పోలీసుశాఖ ప్రధాన బాధ్యత అని,పోలీసుశాఖ మీకు అండగా ఉంటుందని,మీ భద్రత కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నామని, తప్పు చేస్తున్న వారి మీద చర్య తీసుకోవడానికి మీ సమాచారమే వారిపై చట్ట పరమైన చర్యలకు ఆధారం అని అన్నారు.మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీటీం నెంబర్ 6303923700,పెద్దపల్లి జోన్ షీటీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీటీమ్ నెంబర్ 8712659386కి కాల్ చేసి,వాట్సాప్ ద్వారా సందేశం పంపించాలని, అలాగే డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.గత నవంబర్ 2025వరకు రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ వద్ద మొత్తం 68 పిటిషన్లు రాగా దశల వారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు.పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల్లో పబ్లిక్ ఉండే ప్రాంతాలు,పార్కులు,షాపింగ్ మాల్ ప్రాంతాల్లో షీటీమ్స్ డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 60 మంది ఆఖతాయిలను పట్టుకుని కేసులు నమోదు చేసి,తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి హెచ్చరించామని షిటీమ్ సిబ్బంది సహకారం మరువలేనిదని సీపీ అన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

ముగ్గురు యువకులు మృతి

పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**ఖమ్మం,డిసెంబర్03(సూర్య రేఖ)** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సత్తుపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సత్తుపల్లి వియం బంజర వైపు నుంచి సతుపల్లి వెళ్తూ కిష్టారం,అంబేద్కర్ కాలనీ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ను బలంగా ఢీ కొట్టింది.ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు సత్తుపల్లి కొంపల్లి కాలనీ చెందిన విద్యార్థులు సిద్దెసి జయ్(18),మార్సకట్ల శశి(11),మహబూబ్ నగర్ చెందిన సాజిద్(25) అక్కడికక్కడే మృతి చెందారు.పార్థీవ దేహాలను సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆసుపత్రికి చేరుకొని వారి పార్థీవ దేహాలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం..




**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్03 (సూర్యరేఖ)** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని,ఎంపీ పీస్ పాఠశాల, మండలంలోని జెడ్.పీ. హెచ్.ఎస్(బాలికల),జడ్.పి.హెచ్.ఎస్(బాలుర) యుపిఎస్ జిన్నారం,శ్రీ భారతి పాఠశాలలోని విద్యార్థు లందరికీ పాఠశాల ఆవరణలో ఆటల (కుర్చీ,స్కి ప్పింగ్,రన్నింగ్)పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ రెడ్డి,మహమ్మద్ జానీ శేఖర్ సత్యలక్ష్మి సంతోష చైతన్య హరిప్రసాద్ శర్మ తోషిప్,అని ఉపాధ్యాయులు దివ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. బహుమతులు ప్రధానం చేశారు.

## నర్వమండల బిజెపి పార్టీకి, సభ్యత్వానికి రాజీనామా..

బిజెపి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్..

కొందరు వ్యక్తుల వల్ల పార్టీలో విభేదాలవల్లే రాజీనామా..

లంకాల గ్రామస్తుడు బీసం రామకృష్ణ


03-12-2025



**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్ 03 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,నర్వ మండలంలోని లంకల గ్రామంలో బీసం రామకృష్ణ మాట్లాడుతూ..బిజెపి పార్టీ సభ్యత్వానికి ఎవరి ప్రమేయంలేకుండా ఇది నా ఇష్ట పూర్వకంగారాజీనామా చేశానని,లోక్ సభ ఎలక్షన్ లో బిజెపి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి,తీవ్రంగా కృషి చేసినానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసినానని,కొందరు వ్యక్తులు పార్టీలో చేరి,వర్గ విభేదాలను ప్రోత్సహిస్తూ పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టి, ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్న తీరునచ్చక,కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించడంలో విఫలమైన సందర్భంగా బిజెపి పార్టీకి రాజీనామా చేయడం జరిగిందని తన ఆవేదన వ్యక్తం చేశారు.

# పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,డిసెంబర్03(సూర్యరేఖ)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పోలింగ్ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు,స్థానిక సంస్థలు,ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవుగా ప్రకటించడం జరిగిందని,తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు,సేవల అత్యవసరతకు లోబడి ఆ రోజు కార్యాలయానికి ఆలస్యంగా హాజరు కావడం / కార్యాలయం నుండి త్వరగా వెళ్లడం / తక్కువ వ్యవధి గైర్హాజరు విధానాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు.ఎన్నికల కోసం ఉపయోగించబోయే ప్రజా భవనాలు,విద్యా సంస్థల భవనాలు ఇతర భవనాలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవు, పోలింగ్ రోజుకు ముందు రోజు స్థానిక సెలవుగా పరిగణించబడుతుందని దండేపల్లి, హాజీపూర్ జన్నారం,లక్షెట్టిపేట మండలాలకు ఈ నెల 10వ తారీఖు (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం) 11వ తేదీ (పోలింగ్ రోజు), బెల్లంపల్లి భీమిని, కన్నేపల్లి కాసిపేట నెన్నెల, తాండూర్ వేమనపల్లి మండలాలకు ఈ నెల13వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 14వ తారీఖు (పోలింగ్ రోజు), భీమారం,జైపూర్, చెన్నూరు కోటపల్లి, మందమర్రి మండలాలకు ఈ నెల16వ తారీఖు (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం),17వ తారీఖు(పోలింగ్ రోజు) లలో సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు.ప్రకటించిన ప్రాంతాలలోని ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలు/సంస్థల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజు స్థానిక సెలవు ప్రకటించబడిందని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉన్న సంబంధిత అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/వ్యాపార/




పరిశ్రమ యాజమాన్యాలు తమ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పై పేర్కొన్న రోజులను వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని తెలిపారు.

## ఇద్దరూ ముఖ్యమంత్రిలను ఓడించిన కె.వి.ఆర్.




**కామారెడ్డి,డిసెంబర్03(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి నేటితో సరిగ్గా రెండేళ్లు పూర్తి చేసుకున్నారు. 2023డిసెంబర్ 3న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో ఒకే స్థానం నుంచి అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,లను ఆయన ఓడించి సంచలనం సృష్టించారు.ఈ అపూర్వ విజయం జాతీయస్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించి చరిత్ర సృష్టించిన కాటిపల్లివెంకట రమణారెడ్డిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభినందించారు.కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.నిత్యం ప్రజలలో ఉండి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

## నేడు దత్త జయంతి వేడుకలు.



**కామారెడ్డి,డిసెంబర్03(సూర్యరేఖ)** శ్రీదత్త జయంతి పౌర్ణమి సందర్భంగా ఉదయం9 గంటలకు చండి మంత్రాలయంలో యజ్ఞం నిర్వహిస్తున్నారు. 10.30 నిమిషాలకు స్వామి వ్రతం, మధ్యాహ్నం ఒంటిగంటకు మహా ప్రసాదం ఉంటుందని పరివార సభ్యులు తెలిపారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి వ్రతంలో పాల్గొని మహాప్రసాదం స్వీకరించాలని పరివార సభ్యులు కోరారు.

## కల్లూరు మండలంలో ముమ్మరంగా మూడో విడత గ్రామ పంచాయితీల నామినేషన్లు



**ఖమ్మం, డిసెంబర్03 (సూర్య రేఖ) :** కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, ఎర్రబోయిన పల్లి, గ్రామపంచాయతీలో బుధవారం సర్పంచ్ వార్డు సభ్యులు నామినేషన్, చంద్రు పట్ల, బీఆర్ఎస్, సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాటమనేని విజయలక్ష్మి, ముగ్గురు వార్డు సభ్యులతో నామినేషన్ దాఖలు చేశారు. అదే గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా, బండి వాణి, ముగ్గురు వార్డు సభ్యులతో ఇరు వర్గాల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఆ సమయానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, హాజరై కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బండి వాణి కృతజ్ఞతలు తెలియజేసి పంచాయతీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ఆశీర్వదించారు. కల్లూరు మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామపంచాయతీ నుండి కాంగ్రెస్, సిపిఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పొట్రూ శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుక్క నాగమ్మ, సీనియర్ నాయకులు కుక్క యాలాద్రి, బీసీ సంఘం నాయకులు లింగబోయిన పుల్లారావు, బాబురావు, టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, కాటమనేని వెంకటేశ్వరరావు, ఎర్ర బోయినపల్లి మాజీ సర్పంచ్, సింగిశాల ప్రసాద్, వివిధ పార్టీల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# హిందూ దేవుళ్ల పట్ల కాంగ్రెస్ ద్వేషం ఇప్పుడు బయటపడింది

**బీజేపీ లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ రావు**

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్ 03(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి హిందూ,హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చెయ్యాలనే పిలుపు మేరకు బీజేపీ లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో లంగర్హౌస్,గోల్కొండ డివిజన్ల పార్టీ,పార్టీ అనుబంధ సంఘాలతో లంగర్ హౌస్ ప్రాంతంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ దేవుళ్ళు,దేవతలు,హిందూ సమాజంపై వ్యంగ్యంగాను,అనుచితంగా ఉన్నాయని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ,తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...హిందువులు మరియు హిందూ దేవుళ్ల పట్ల కాంగ్రెస్ కలిగి ఉన్న ద్వేషం ఇప్పుడు



బయటపడిందన్నారు.హిందూ సమాజం తీవ్రంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని,మనం విడిపోయి అవమానాన్ని భరినాచేకన్నాఐక్యంగా ఉండి మన బలాన్ని నిరూపించుకుందామని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ చెరుకుల ఉదయ్ కుమార్,కార్వాన్ కన్వీనర్ ఆకుల గోవర్ధన్,పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి పూర్ణచందర్ నాగేంద్రప్రకాష్ ఆమంచి శ్రీకాంత్,మహిళా మోర్చా అధ్యక్షురాలు సరళ గీత,సంతు జ్ఞానేశ్వర్,యువ మోర్చా అధ్యక్షులు నితీష్ రెడ్డి,రాజు,మనోజ్,నితిన్ వ్యాస్, గంగాధర్,రాహుల్ శర్మ,బల్వంత్,శ్రీనివాస్,ఈశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవుళ్ళపై సీఎం వివాదస్పద వ్యాఖ్యలు





**సీఎం దిష్టిబొమ్మ దహనానికి బిజెపి యత్నం అడ్డుకున్న పోలీసులు**

**మందమర్రి,డిసెంబర్03(సూర్యరేఖ)** హిందువులకు మూడు కోట్ల మంది దేవతలు ఉన్నారని,మనకు దేవుడిపైనే ఏకాభిప్రాయం లేదని రేవంత్ రెడ్డి చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా స్థానిక పోలీసులు అడ్డుకున్నారు.రేవంత్ రెడ్డి డీసీసీ అధ్యక్షుల సమావేశంలో హిందూ మతంలో కోట్లాది దేవతల ఉన్నారని,వివాహం కానివారికి హనుమంతుడు,మద్యపానం చేసేవారికి ఒక దేవుడు,కల్లు పోసి కోడి బలి చేసేవారికి మరొకరు, పప్పన్నం తినేవారికి మరొకరు వంటి వ్యాఖ్యలకు భాజపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పట్టణ భాజపా ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని కోల్ బెల్ట్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్,ఎస్సీ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రోడ్డ మోహన్,లు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ సమాజంపై అనుచిత వ్యాఖ్యలతో దాడి చేయడం తెలంగాణ ప్రజల దురదృష్టమని,ఆలోచన లేని ముఖ్యమంత్రిని ఎన్నుకున్నందుకు రాష్ట్ర ప్రజలు సిగ్గు పడుతున్నారని అన్నారు.హిందూ కుటుంబంలో జన్మించి హిందూ దేవుళ్లను అవమానపరిచే విధంగా మాట్లాడడం హిందూ సమాజంపై దాడి చేయడమే కాకుండా హిందువుల మనోభావాలను దెబ్బ తీశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో అనేక హిందూ దేవాలయాలపై దాడులు జరిగితే కనీసం స్పందించని ముఖ్యమంత్రి ఎవరి మెప్పు కోసం పనిచేస్తున్నాడో స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి తన పద్ధతి మార్చుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డివి దీక్షితులు,పట్టణ ఉపాధ్యక్షులు శనిగారపు శ్రీనివాస్, తుపాకుల శ్రీనివాస్,గాదె రాములు దుర్గం సత్యంబాబు,పోషంపెల్లి శేఖర్,కొంతం రాజు జక్కుల మహేష్,అల్లంల నగేష్,పోషంపెల్లి శ్యాంసుందర్, శ్రీనివాస్ ప్రవీణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## వికలాంగులకు ఆర్టీసీ బస్సు పాస్,లను అందజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్




**ఖమ్మం/సత్తుపల్లి,డిసెంబర్03(సూర్యరేఖ)** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్వర్ణిక చారిటబుల్ ట్రస్ట్ (స్వచ్ఛంద సేవా సంస్థ)వికలాంగులకు ఆర్టీసీ బస్ పాస్,లను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీహనుమత్ వ్రతం..





**మందమర్రి,డిసెంబర్03 (సూర్యరేఖ)** స్థానిక పాలచెట్టు ప్రాంతంలో గల పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయంలో మొట్ట మొదటి సారిగా శ్రీహనుమత్ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. పూజారులు నర్సింహాశాస్త్రి, కృష్ణకాంతాచార్యులు రమాణచార్యు, లు ముందుగా ఆంజనేయస్వామి వారికి సుప్రభాత సేవ,ఫల పంచామృత అభిషేకం నిర్వహించి,అనంతరం మంత్రోచరణల నడుమవ్రతం ఆరంభించారు.ఈ వ్రతంలో సామూహికంగా వంద మంది దంపతులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి కృష్ణకాంతాచార్యులు మాట్లాడుతూ...ఈ పవిత్రమైన మార్గశిర శుద్ధ త్రయోదశి బుధవారం రోజున ఆంజనేయ స్వామి వారు లంకా పట్టణంలో సీతాదేవిని దర్శించి శ్రీరామకార్యానికి విజయాన్ని సాధించారని,అందుకే ఈ రోజున వ్రతం ఆచరించిన వారికి కార్యసిద్ధి విజయంలభిస్తాయని సీతమ్మవారు వరమోసగిందని తెలిపారు. పురాణాల ప్రకారం ఈ వ్రతాన్ని శ్రీరాముడు శ్రీకృష్ణుడు,ధర్మరాజు,ద్రౌపతి వంటి మహనీయులు ఈ వ్రతాన్ని ఆచరించి కష్టాల నుండి విముక్తి పొంది విజయాన్ని సాధించారని అన్నారు.ఈ శ్రీహనుమత్ వ్రతం ఆచరించిన వారికి సకల కార్యాలలో విజయం వరిస్తుందని,ధైర్యం ఆత్మవిశ్వాసం ఆరోగ్య ప్రాప్తి కలుగుతుందని శని నవగ్రహ దోషాల నివారణ,భయం ఆందోళనల వంటివి తొలగిపోతాయ ని అన్నారు.ఈ సందర్భంగా వ్రతం అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దేవతమూర్తుల ను దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.కార్యక్రమంలో శంకర్ రావు, నలువల సమ్మయ్య,సిద్ధం అంజయ్య,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ నాయకులు..

## సీఎం దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు







**రాజేంద్రనగర్,డిసెంబర్03(సూర్యరేఖ)** సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలను సహించేది లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. తక్షణమే సీఎం వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని అన్నారు.హిందూ దేవుళ్ళను అవమాన పరుస్తూ, హిందూ సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడ డాన్ని నిరసిస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆరంగర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై సీఎం వ్యాఖ్యల ను ఖండించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజాన్ని,హిందూ దేవతలను అవమానించే విధంగా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈ ధర్నా చేపట్టినట్లు వివరించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో ముస్లిం అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటే ముస్లిం అని మాట్లాడిన రేవంత్ రెడ్డి హిందువులను,హిందూ దేవీదేవతలను ఇలా అవమానపరచడంపై అగ్రహం వ్యక్తం చేశారు. ఇతర మతస్తుల దేవుళ్లపై వ్యాఖ్యలు చేసే దమ్ము ఉందా అని ప్రశ్నించారు.హిందూ దేవుళ్ళను తూలనాడిన సిఎం ముక్కు నేలకురాసి హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.హిందూ భావాలను దెబ్బతీసే, సమాజంలో విద్వేషాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం బాధ్యతాయుతమైన వ్యవహారమేమీ కాదని తీవ్రంగా ఖండించారు. హిందూ సమాజాన్ని అవమానించిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.హిందూ ధర్మాన్ని అవమానించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అవసరమైతే తీవ్ర ఉద్యమాలు చేపట్టడానికి బీజేపీ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.హిందూ సమాజ గౌరవం,హిందూ దేవతలను ధర్మరక్షణ రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి బీజేపీ నాయకులు ఎంతో గట్టిగా ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నా రు.దీని కారణంగా కొంతసేపు ఉద్రిక్తత నెలకొని నినాదాలు ఆందోళనలు జోరుగా సాగాయి. మజ్లిస్? సహవాస దోషంతో హిందువుల మీద,దేవీ దేవతల మీద బరితెగించి మాట్లాడుతు న్నారని మండిపడ్డారు.తెలంగాణలో కూడా హిందువులంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది. హిందువుల శక్తి ఏంటో రేవంత్ రెడ్డికి,యావత్ కాంగ్రెస్ పార్టీకి తెలియజేయ వలసిన సమయం ఆసన్నమైందన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ఇన్‌ఛార్జ్ వై.శ్రీధర్,చేవెళ్ల బిజెపి లోక్‌సభ కన్వీనర్ నారాగూడెం మల్లారెడ్డి,కొమురయ్య,జోగు రవి కడెం సుధాకర్ (రాష్ట్ర కౌన్సిల్ మెంబర్) కోరని సదానంద్,సోల్కర్ రెడ్డి,రాచూరి రాజశేఖర్ సరితా రెడ్డి,సూరెడ్డి వినయ్ రెడ్డి,పసుపుల సందీప్ సులిగే వెంకటేష్,గోదా పాండు యాదవ్ ఎస్. రాహుల్ రెడ్డి,రాజా శేఖర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,పవన్,బాబురావు యాదవ్ పాతలా వత్ రామారావు,ఈ.వేణు గోపాల్, ఆదిమూల చంద్రశేఖర్,మన్మోహన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,తదితర రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2047నాటికి విక్షిత్ భారత్ సాధించడానికి కృషి

### భవిష్యత్తులో భారత ఆర్థిక వ్యవస్థ అవకాశాలు,సవాళ్లపై చర్చ..

### ముగిసిన వ్యవసాయ ఆర్థికశాస్త్ర పరిశోధన సంఘం 33వ వార్షిక సమావేశం..

### ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి చైర్మన్,డాక్టర్ ఎస్.మహేంద్రదేవ్





**రాజేంద్రనగర్,డిసెంబర్03(సూర్యరేఖ)**భారతదేశ ంలోని వ్యవసాయ ఆర్థిక శాస్త్ర పరిశోధన సంఘం 33వ వార్షిక సమావేశం బుధవారం నగరంలోని నార్మ్‌లో ముగిసింది. ఈ సంవత్సరం సదస్సు థీమ్"వ్యవసాయ వ్యాపారంలో ఆవిష్కరణలు మహిళలను సాధికారపరచడం వాతావరణాన్ని తట్టుకునే వ్యవసాయం" ముగింపు సెషన్ నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్ర ధానమంత్రికి ఆర్థిక సలహామండలి చైర్మన్, డాక్టర్ ఎస్.మహేంద్రదేవ్ హాజరయ్యారు. భవిష్యత్తులో భారత ఆర్థిక వ్యవస్థ అవకాశాలు సవాళ్ల గురించి చర్చించే సమయంలో వ్యవసాయాన్ని ప్రభావితం చేసే అంశాలు విధానాలను లోతుగా వివరించారు సూచించబడిన పరిష్కారం శ్రమతో కూడిన తయారీని విస్తరించడం సేవలు ఈ సమయంలో అవసరం తద్వారా వ్యవసాయానికి పరిష్కారం వ్యవసాయేతర రంగంలో ఉందని తిరిగి నిర్ధారించబడింది. 2047నాటికి విక్షిత్ భారత్ సాధించడానికి, వ్యవసాయం,వ్యవసాయ ఆదాయాల దృక్పథాన్ని రూపొందించే ఐదు అంశాలు ఉన్నాయన్నారు. భౌగోళిక రాజకీయ వాణిజ్య సుంకాలు వంటి ప్రపంచ అంశాలు వినియోగ విధానాలలో సవాళు ,,డిజిటల్ టెక్నాలజీతో సహా సాంకేతికత,పోషక సవాళ్లు,స్థిరత్వం,వాతావరణ మార్పు,వ్యవసాయ కార్యకలాపాలలో మహిళల భాగస్వామ్యం కూడా ఒక ప్రధాన దృష్టి, ముఖ్యంగా ప్రాసెసింగ్ మార్కెటింగ్,వ్యవసాయ సేవలలో చిన్న రైతులకు ప్రత్యేక మద్దతు,ప్రజా వస్తువులు ఇన్‌పుట్ అవుట్‌పుట్ మార్కెట్‌లకు లింకులు అవసరమన్నారు.వ్యవసాయంపై గ్రామీణ జనాభా అధికంగా ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా భారతదేశ వ్యవసాయ ఆహార వ్యవస్థలను నిలబెట్టడంలో వ్యవసాయేతర రంగం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జికె చద్దా,ఎరా అధ్యక్షుడు డాక్టర్ పికె జోషి,వ్యవసాయ ఆర్థికవేత్తలు,పరిశ్రమ సిబ్బంది,శాస్త్రవేత్తలు,యువ పండితులు విద్యార్థులు,సహా దాదాపు300 మంది,నార్మ్ అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో పలువురు కాంగ్రెస్ లో చేరికలు..





**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్03 (సూర్య రేఖ)** నారాయణపేట జిల్లా,మక్తల్ నియోజక వర్గంలో పార్టీ కార్యాలయం నందు మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో మక్తల్ మండలం,రుద్ర సము ద్రం గ్రామానికి చెందిన పులువురు బీఆర్ఎస్, బిజెపి,పార్టీల కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి క్యాంప్ కార్యా లయంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. నియోజకవర్గానికి మంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి,తాము కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులమై పార్టీలో చేరామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారుధీమా వ్యక్తం చేస్తూ,అభివృద్ధిలో పాలు పంచుకుంటామన్నారు.

## భూ నిర్వాసితులకు నష్ట పరిహారం ఇస్తే ఎవ్వరికి అభ్యంతరం లేదు

**నారాయణపేట,డిసెంబర్03(సూర్యరేఖ):**మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఎకరాకు రూ.20 లక్షల నష్ట పరిహారం ఇస్తే ఎవ్వరికి అభ్యంతరం లేదని జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా ఓ ప్రకటనలో తెలిపా రు.గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్న భూనిర్వాసితులకు నష్ట పరిహారం ఇస్తుంటే ప్రజా సంఘాలు,అన్ని పార్టీల వారు స్వాగతిస్తారు తప్ప,ఎవరు వ్యతిరేకించరని తెలిపారు. నారాయణపేట జిల్లా అభివృద్ధి కోసం వారి విలువైన భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం ఇవ్వవద్దని ఎవరన్నా అంటే,వారు జిల్లా అభివృద్ధిని అడ్డుకొనే ద్రోహులుగా అనుకోవచ్చని అన్నారు.ప్రభుత్వం వెంటనే రూ.20 లక్షల నష్టపరిహారం జీవో జారీ చేసి,ఈ ఎత్తిపోతలలో భూమి కో ల్పోయిన వారికి చెక్కులు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా రైతులు భూములు కోల్పోయిన వారికి ఎల్లప్పుడూ ఋణపడి ఉంటారని తెలిపారు.వారి త్యాగం మరువలేనిది,కావున ప్రభుత్వం భూ నిర్వాసితులకు ఇబ్బందులు కలుగకుండా వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

## కల్లూరు మండలంలో పోటీగా నామినేషన్లు



**ఖమ్మం,డిసెంబర్03(సూర్య రేఖ)** కల్లూరు మండల పరిధిలోని బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల తరపున అభ్యర్థులు సర్పంచులకు,వార్డు అభ్యర్థులకు నామినేషన్లు వేశారు.ప్రధానంగా చెన్నూరు పెద్ద కోరుకొండి ముచ్చవరం లింగాల,చంద్రుపట్ల,బత్తులపల్లి నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ శ్రీజ డిపిఓ ఆశాలతలు పర్యవేక్షకులు విజేత చంద్రశేఖర్లు పరిశీలించారు.214 వార్డులకు గాను 34 నామినేషన్లు దాఖలైనట్లు 23 పంచాయతీలుగాను 18 నామినేషన్ లు దాఖలు కాగా కొర్లగూడెం,చిన్న కోరుకొండి నామినేషన్ కేంద్రాల్లో ఒక్కటి కూడా దాఖలు కాలేదు.బుధవారం కొనసాగిన నామినేషన్ ప్రక్రియ పోటీగా జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు గెలుచుకోవాలి.




షబ్బీర్ అలీ

**కామారెడ్డి,డిసెంబర్03 (సూర్యరేఖ)** ఓకామా రెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం స్థానిక సం స్థల ఎన్నికల ప్రచార సర్వే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు లు షబ్బీర్ అలీ కామా రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల మరియు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కామారెడ్డి నియోజకవర్గంలో 80 శాతం పైగా గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులేలను గెలిపించాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని ఆయన కోరారు. కామారెడ్డి నియోజకవర్గంలో అన్ని తానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తున్నారు. కార్యకర్తలు కూడా అదే ఉత్సాహంతో ఆయన వెంట నడుస్తున్నారు.

## అక్కన్నపేట సర్పంచ్ అభ్యర్థిగా బక్కయ్యగారి యాదగిరి..

**గ్రామాభివృద్ధి పథకంతో ముందుకు..ప్రజానమ్మకమే తన బలం**



**రామాయంపేట,డిసెంబర్03(సూర్యరేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా బక్కయ్యగారి యాదగిరి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...గ్రామాన్ని ప్రతి రంగంలోనూ అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో ప్రాథమిక వసతుల మెరుగుదలపై దృష్టిపెట్టనున్నట్లు యాదగిరి తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా,వీధి స్ట్రీట్‌లైట్లు వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు.అదేవిధంగా గ్రామంలోని నిరుపేద కుటుంబాలు వితంతువులు వృద్ధుల కోసం పెన్షన్‌లను ఎలాంటి ఇబ్బంది లేకుండా అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

**"అక్కన్నపేట అభివృద్ధి నా ధ్యేయం..**

ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. గ్రామ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్న నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని మన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి," అని యాదగిరి అభ్యర్థించారు. స్థానిక రాజకీయ వర్గాల్లో యాదగిరి అభ్యర్థిత్వం చర్చనీయాంశంగా మారింది. గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం ఆయన ప్రచారానికి వేగం తెచ్చింది.

# 'చాలా ఏళ్లుగా ఉన్న కోరిక తీరింది'.. వెంకటేశ్



టాలీవుడ్ హీరో విక్టరీ వెంకటేశ్ ఈ ఏడాది సంక్రాంతికి బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ టాలీవుడ్ ఆడియన్స్‌ను అలరించింది. అయితే సంక్రాంతి వస్తున్నాం హిట్ తర్వాత వెంకీ మామ ఇటీవలే మరో మూవీని ప్రకటించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ డైరెక్షన్‌లో ఆయన నటిస్తున్నారు. మరోవైపు వచ్చే ఏడాది సంక్రాంతి సీజన్‌లోనూ వెంకీ మామ సందడి చేయనున్నారు. అనిల్ రావిపూడి-మెగాస్టార్ చిరంజీవి కాంబోలో వస్తోన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రంలో కనిపించనున్నారు. ఈ మూవీలో ఓ కీలక పాత్రలో వెంకీమామ నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు షూటింగ్‌కు సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు హీరో వెంకటేశ్. మనశంకర వరప్రసాద్ చిత్రంలో నా పాత్ర షూటింగ్ ముగిసిందని ట్వీట్ చేశారు. వెంకటేశ్ తన ట్వీట్‌లో రాస్తూ..'మనశంకరవరప్రసాద్ మూవీ కోసం ఈరోజు నా పాత్రను ముగించా. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం. నాకు ఇష్టమైన మెగాస్టార్‌తో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రం నాకు ఎన్నో అందమైన జ్ఞాపకాలను మిగిల్చింది. ఎన్నో రోజులుగా మెగాస్టార్ చిరంజీవితో స్క్రీన్ పంచుకోవాలనే కోరిక ఉండేది. చివరికీ ఈ ప్రత్యేక చిత్రం కోసం అనిల్ రావిపూడి మమ్మల్ని ఒకచోట చేర్చినందుకు చాలా సంతోషంగా ఉంది. 2026 సంక్రాంతిని మీ అందరితో థియేటర్లలో చూసేందుకు వేచి ఉండలేకపోతున్నా' అంటూ పోస్ట్ చేశారు. కాగా.. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద పోటీపడనుంది.

# 18 కిలోలు తగ్గాను.. నచ్చకపోతే క్షమాపణలు చెబుతా




"నేను ఇండస్ట్రీకి వచ్చి పద్దెనిమిదేళ్లు అయింది. నా నటన గురించి ఇప్పటివరకు నెగెటివ్ కామెంట్స్ రాలేదు. 'సైక్ సిద్ధార్థ' సినిమా నచ్చకపోతే ప్రెస్‌మీట్ పెట్టి ప్రేక్షకులకు క్షమాపణలు చెబుతాను. ఒకవేళ ఫెయిల్ అయినా ఇక్కడే ఉంటూ సినిమాలు చేస్తాను. గెలిచేవరకు ప్రయత్నిస్తూనే ఉంటాను" అన్నారు శ్రీ నందు. వరుణ్ రెడ్డి దర్శకత్వంలో శ్రీ నందు, యామినీ భాస్కర్ జోడీగా నటించిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. రానా స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్‌పై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 12న రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శ్రీ నందు మాట్లాడుతూ%-% "ఈ చిత్రకథ ఇప్పుడున్న సొసైటీకి రిలేట్ అయ్యేలా, యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. దర్శకులు రాఘవేంద్రరావు, సాయిరాజేశ్, అనుదీప్‌గార్లు మా సినిమా చూసి, అభినందించారు. ఈ చిత్రం కోసం నేను పద్దెనిమిది కిలోలు తగ్గాను" అని చెప్పారు. "మా సినిమా అందర్నీ ఎంటర్‌టైన్ చేస్తుంది" అన్నారు వరుణ్ రెడ్డి. "చాలా గ్యాప్ తర్వాత నా సినిమా రిలీజవుతోంది. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను" అన్నారు యామినీ భాస్కర్.



# 'అలాంటి వారిని కఠినంగా శిక్షించాలి'

## రష్మిక వార్నింగ్!

టెక్నాలజీ వచ్చాక ప్రతి పని మరింత సులభతరమైపోయింది. ఇప్పుడు మనం పూర్తిస్థాయి డిజిటల్ ఇండియాగా మారిపోయాం. దీంతో సాంకేతికత పెరిగే కొద్ది సవాళ్లు కూడా అదే స్థాయిలో రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో.. అంతే వేగంగా సమస్యలు కూడా తెచ్చిపెడుతోంది. ముఖ్యంగా ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఉద్యోగాలపై ప్రభావం మాత్రమే కాదు.. వ్యక్తిగత గోప్యతకు కూడా సవాల్‌గా మారింది. సినీతారలు ఫోటోలను ఇష్టమొచ్చినట్లుగా ఏఐతో ఎడిట్ చేసి నెట్టింట పోస్ట్ చేస్తున్నారు. వీటిలో మంచికంటే ఎక్కువగా అసభ్యకరమైన కంటెంట్ ఉంటోంది. వీటి బారిన ఇప్పటికే పలువురు అగ్ర సినీతారలు పడ్డారు. ఏఐని మంచి పనుల కోసం ఉపయోగించాలి కానీ.. ఎక్కువ శాతం దుర్వినియోగం చేయడానికే మొగ్గు చూపుతున్నారు. ?అలా చాలామంది సినీతారల ఫోటోలను మార్ఫింగ్ చేసిన సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేస్తున్నారు. ఇలా దుర్వినియోగానికి ఏఐని వాడుకోవడంపై రష్మిక మందన్నా రియాక్ట్ అయింది. ఏఐ అనే మన అభివృద్ధికి కోసమని.. అంతేకానీ అసభ్యతను సృష్టించడానికి కాదని ట్వీట్ చేసింది. మహిళలను లక్ష్యంగా చేసుకుని దుర్వినియోగానికి పాల్పడుతున్న కొంతమందికి నైతికత లేదని మండిపడింది. మనం నిజాన్ని సృష్టించినప్పుడు.. వివేచన అనేది గొప్ప రక్షణగా మారుతుందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. రష్మిక తన ట్వీట్‌లో రాస్తూ..' ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోండి.. ఇంటర్నెట్ అనేది నిజానికి అద్దం లాంటిది కాదు.. అది ఏదైనా సృష్టించగలిగే ఓ కాన్వాస్. ఇకపై ఏఐ టెక్నాలజీని దుర్వినియోగానికి కాకుండా.. గౌరవప్రదమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించడానికి ఉపయోగించుకుందాం. ఇక్కడ మనం నిర్లక్ష్యం కంటే బాధ్యతగా వ్యవహరిద్దాం.. ప్రజలు మనుషుల్లా వ్యవహరించకపోతే.. అలాంటి వారికి కఠినమైన, క్షమించరాని శిక్షలు విధించాలి' అంటూ పోస్ట్ చేసింది. ఇది కాస్తా నెట్టింట వైరల్ కావడంతో కొందరు నెటిజన్స్ రష్మికకు మద్దతుగా పోస్టులు పెడుతున్నారు.




# నాగబంధం క్లైమాక్స్ కోసమే అన్ని కోట్లా? విరాట్ కర్ణ-అభిషేక్ నామా భారీ ప్లాన్!

టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు తెరకెక్కించి వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్‌గా నిలిచిన వారిలో ఒకరు అభిషేక్ నామా. డెవిల్ తర్వాత ఈ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్ నుంచి వస్తున్న చిత్రం నాగబంధం అడ్వెంచరస్ మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ్ ఆలయాల్లో గుప్త నిధుల ఆవిష్కరణల స్ఫూర్తిగా వస్తోన్న ఈ చిత్రంలో పెదకాపు సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన విరాట్ కర్ణ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీ క్లైమాక్స్ ఇదివరకెన్నడూ లేని విధంగా చిత్రీకరిస్తున్నారట. తాజా టాక్ ప్రకారం ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ రామానాయుడు స్టూడియోస్‌లో నిర్మించిన అద్భుతమైన మైథలాజికల్ సెట్‌లో క్లైమాక్స్‌ను షూట్ చేస్తున్నారు. ఈ సీక్వెన్స్ కోసం ఏకంగా రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నారంటే విజువల్స్ ఏ రేంజ్‌లో ఉండబోతున్నాయో అర్థం చేసుకోవచ్చు. గ్లోబల్ యాక్షన్ అడ్వెంచరస్ కొరియోగ్రఫర్  ఈ హై ఆక్టేన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నభానటేశ్, ఐశ్వర్య మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, నిక్ స్టూడియోస్, తారక్ సినిమాస్ బ్యానర్లపై అభిషేక్ నామా, కిశోర్ అన్నపురెడ్డి, లక్ష్మి ఐరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్ స్టోరీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. నాగబంధం చిత్రాన్ని 2026లో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# తండ్రి పాత్రలో రవితేజ.. శివ నిర్వాణ మూవీ టైటిల్ ఇదేనట!

టాలీవుడ్‌లో కథను నమ్మి సినిమా చేసే డైరెక్టర్లలో ఒకరు శివ నిర్వాణ. చివరగా విజయ్ దేవరకొండతో కలిసి ఖుషి సినిమా తెరకెక్కించగా.. బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. అయితే ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలు మాత్రం అందుకోలేకపోయింది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయం అందుకోలేకపోయినా.. మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీ తర్వాత శివ నిర్వాణ టాలీవుడ్ యాక్టర్ రవితేజతో సినిమా చేస్తున్నాడంటూ ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. థ్రిల్లర్ జోనర్‌లో రాబోతున్న ఈ మూవీ 2026లో ప్రేక్షకుల ముందుకు రానుంది. మేకర్స్ ఈ చిత్రానికి ఇరుముడి టైటిల్‌ను పరిశీలిస్తున్నారని తాజాగా ఓ వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తన కూతురిని రక్షించుకునేందుకు ఎంతవరకైనా వెళ్లే తండ్రి చుట్టూ తిరిగే కథ నేపథ్యంలో ఈ మూవీ ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా ఫైనల్ కాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించనున్న ఈ చిత్రానికి కాంతార ఫేం అజనీశ్ లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. రవితేజ అంటే మాస్ అప్పీల్, ఎనర్జిటిక్ డ్యాన్స్, యాక్షన్, కామెడీ, రొమాన్స్..ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉంటాయని తెలిసిందే. అయితే రవితేజ ఈ సారి మాత్రం రూటు మార్చి థ్రిల్లర్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్, రవితేజ కాంబినేషన్‌లో ఇప్పటికే అమర్ అక్బర్ ఆంటోనీ చిత్రం వచ్చింది. మరోవైపు ఇదే ప్రొడక్షన్ హౌజ్‌లో ఖుషి మూవీ చేశాడు శివ నిర్వాణ. ఇక ఈ ఇద్దరినీ ట్రాక్‌పైకి తీసుకొస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ ఎలాంటి హిట్ అందుకుంటారో చూడాలి.



Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,